మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :195 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శనివారం 17-10-2026 పేజీలు 15 వేల 5/-

ఢిల్లీలో నిరసనలతో రూ.2వేల

కోట్ల వ్యాపార నష్టం?

ప్రధాని మోదీకి వర్తక సంఘాల లేఖ



న్యూఢిల్లీ అక్టోబర్ 16

దేశ రాజధాని ఢిల్లీలో వరుస ఆందోళనలు, నిరసన ప్రదర్శనల కారణంగా తమ వ్యాపారాలు దారుణంగా దెబ్బతిన్నాయని వర్తక సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. దసరా, ధంతేరాస్, దీపావళి వంటి అత్యంత కీలకమైన పండుగల సీజన్‌లో (అక్టోబర్-డిసెంబర్) వ్యాపార కేంద్రాలలో నిరసనలను వెంటనే నిషేధించాలని, ఆందోళనల వల్ల జరిగిన రూ. 2,000 కోట్ల మేర నష్టాన్ని ఆందోళనకారుల నుంచే రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ లాజ్‌పత్ నగర్, సరోజినీ నగర్, ఆటోమోటివ్ పార్ట్స్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. అక్టోబర్ 10న జరిగిన ఆందోళనలు, ఆ తర్వాత నెలకొన్న ఉద్రిక్తతల వల్ల భయాందోళన చెందిన వినియోగదారులు దాదాపు 4-5 రోజుల పాటు మార్కెట్లకు రాకపోవడంతో షాపులు వెలవెలబోయాయని వర్తకులు లేఖలో పేర్కొన్నారు.

పునర్విభజన బిల్లుపై కేంద్రం కసరత్తు..

ప్రత్యేక సమావేశం దిశగా అడుగులు..?



న్యూఢిల్లీ అక్టోబర్ 16

ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలు, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లుల ఆమోదం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించే అంశంపై కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ బిల్లులకు అవసరమైన మద్దతు కూడగట్టేందుకు ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

ప్రత్యేక సమావేశం నిర్వహణపై కేంద్రం కసరత్తు చేస్తోందని, త్వరలోనే సమావేశ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. కాగా, మహిళా రిజర్వేషన్ల అమలుతో పాటు లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను ఏప్రిల్ 17న కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే, ఆ బిల్లుకు అవసరమైన మద్దతును కూడగట్టడంలో కేంద్రం విఫలమైంది. మరోవైపు, నీట్ పేపర్ లీక్‌పై ప్రతిపక్షాల నిరసనలు, విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వ చర్యల నేపథ్యంలో వర్షాకాల సమావేశాల్లో బిల్లులను తిరిగి ప్రవేశపెట్టాలన్న కేంద్రం ప్రయత్నాలు ముందుకు సాగలేదు. దీంతో ఈ ప్రతిపాదనలను మరోసారి పార్లమెంట్ ముందుకు తీసుకురావాలని కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం తనకు మద్దతిచ్చే పార్టీల సంఖ్యను పెంచుకునేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు 22 మంది ఎంపీలు ఉన్న డీఎంకేతో కేంద్రం చర్చలు జరుపుతోందని సమాచారం. అలాగే, మరికొన్ని చిన్న పార్టీలతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరోవైపు, అక్టోబర్ 26, 27 తేదీల్లో పార్లమెంట్‌లో 12వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం జరగనుంది. ఈ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల తేదీలను ఖరారు చేసే అవకాశం ఉంది. ఒకవేళ ప్రత్యేక సమావేశాల నిర్వహణపై కేంద్రం నిర్ణయం తీసుకుంటే ఇండియా కూటమి ఏ విధంగా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారనుంది.

విమాన టికెట్ ధరలకు కళ్లెం..

కొత్త నిబంధనలపై సుప్రీంకోర్టుకు కేంద్రం కీలక సమాచారం



న్యూఢిల్లీ అక్టోబర్ 16

విమాన టికెట్ ధరల నిబంధనలపై దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఫ్లైట్ ధరలను నియంత్రించేందుకు ఉద్దేశించిన నూతన నిబంధనల విషయం కొలిక్కి వచ్చిందని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఆ నిబంధనలకు పరిపాలనాపరమైన అనుమతులు కూడా లభించాయని పేర్కొంది. వచ్చే రెండు వారాల్లో వాటిని నోటిఫై చేస్తామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను మరోసారి విచారించిన సుప్రీంకోర్టు.. వచ్చే నెల 16న తదుపరి విచారణ చేపడతామని తెలిపింది. అప్పటిలోగా విమానాల టికెట్ ధరలకు సంబంధించిన కొత్త రూల్స్‌ను తమ ముందు ఉంచాలని కేంద్రాన్ని ఆదేశించింది. డిమాండ్ ఉన్న సమయాల్లో ఎయిర్‌లైన్స్ టికెట్ ధరలను భారీగా పెంచుతుండడంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ఇష్టానుసారంగా పెంచడంతో విమాన ప్రయాణం ఖరీదుగా మారుతోందని, వీటిని నియంత్రించాలని కోరుతూ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఫ్లైట్ ఛార్జీల నిర్ణయంపై మరింత నిశిత పరిశీలన జరగాలని, పరిష్కార చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. కొంతకాలంగా ఈ పిటిషన్‌పై విచారణ జరుపుతోన్న సుప్రీంకోర్టు.. నిబంధనలు పాటించని విమాయాన సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వానికి సూచించింది. అయితే భారతీయ వాయుయాన్ అధినియం-2024 చట్టం కింద కొత్త నిబంధనలు రూపొందించిన కేంద్ర ప్రభుత్వం.. ఈ ముసాయిదాను సర్వోన్నత న్యాయస్థానంకి ఇటీవలే అందించింది.

డిండి ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే ఆపాలి

సీఎం రేవంత్‌కు డీకే అరుణ డిమాండ్

జడ్చర్ల, అక్టోబర్16:

నీవు నిజమైన పాలమూరు బిడ్డవే అయితే డిండి ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వెంటనే నిలిపి వేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మహబూబ్‌నగర్ ఎంపీ, బీజేపీ నేత డీకే అరుణ డిమాండ్ చేశారు. అప్పుడే నిన్ను కొండారెడ్డి పులిబిడ్డ అంటారని పేర్కొన్నారు. శుక్రవారం జడ్చర్లలో బీజేవైఎం క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. ఎట్టి పరిస్థితుల్లో డిండి ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే నిలిపి వేయాల్సిందేనని తెలంగాణ ప్రభుత్వానికి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పక్కన పెట్టిన ఈ ప్రాజెక్టును మళ్లీ మీరెందుకు చేపడుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిని మహబూబ్‌నగర్ ఎంపీ సూటిగా ప్రశ్నించారు. పాలమూరు జిల్లా నుంచి ముఖ్యమంత్రిని చేసినందుకు ఈ ప్రాంత రైతుల గొంతులు కోస్తావా? అంటూ సీఎం రేవంత్‌పై నిప్పులు చెరిగారు. మీ స్వార్థం చూసుకోకండి పాలమూరు కరువును చూడండంటూ నల్గొండ రెడ్డిలకు ఈ సందర్భంగా ఎంపీ అరుణ సూచించారు. పాలమూరు జిల్లా కన్నా అధిక ఆయకట్టు నల్గొండ జిల్లాలోనే ఉందని గుర్తు చేశారు. మీరు బాగుండాలి మేము బాగుండాలనే గుణం ఉండాలి కానీ.. మేమే బాగుండాలనే ఉద్దేశం మంచిది కాదని వారికి డీకే అరుణ హితవు పలికారు. పాలమూరుని ఎండబెట్టాలనే ఉద్దేశంతోనే డిండి ప్రాజెక్టును తెస్తున్నారా? అని



సందేహం వ్యక్తం చేశారు. పాలమూరు వలసలు కొనసాగించాలనేదే మీ ఉద్దేశ్యమా? అని ప్రశ్నించారు. డిండి ప్రాజెక్ట్ నిర్మాణంతో పాలమూరు జిల్లా ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా వారంతా భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయాంలో తమ ఒత్తిడితోనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం నిలిపి వేశారని గుర్తు చేశారు. పాలమూరు నుంచి ఎంపీగా గెలిచి ఆ జిల్లా ప్రజలు గొంతు కోస్తావా? అని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను నిలదీయడంతో ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ ప్రస్తావించారు.

వాళ్లంతా నీ స్నేహితులే కదా..

రాహుల్ గాంధీకి ఖర్గే చురకలు..



న్యూఢిల్లీ అక్టోబర్ 16

కాంగ్రెస్ పార్టీని వీడిన నాయకులపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఖర్గే సరదాగా స్పందించారు. మాజీ కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, గులాం నబీ ఆజాద్ వంటి నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యల సందర్భంగా ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. కాంగ్రెస్ నుంచి వెళ్లిపోయిన ఆ నేతలంతా ఒకప్పుడు రాహుల్ గాంధీకి స్నేహితులేనని గుర్తుచేస్తూ ఖర్గే చమత్కరించారు యువజన కాంగ్రెస్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ)కు చెందిన సుమారు 60 మంది కార్యకర్తలతో రాహుల్ గాంధీ గురువారం సమావేశమయ్యారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో యువ కార్యకర్తలతో రాహుల్ మాట్లాడారు. కాంగ్రెస్‌ను వీడిన నాయకుల గురించి మాట్లాడుతూ.. పిరికివాళ్లు, స్వార్థపరులు పార్టీని విడిచిపెట్టారని, ఇప్పుడు పార్టీలో మిగిలింది సింహాలేనని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇందుకు ఉదాహరణగా జ్యోతిరాదిత్య సింధియా, గులాం నబీ ఆజాద్ పేర్లను ప్రస్తావించారు. రాహుల్ వ్యాఖ్యలపై ఖర్గే సరదాగా స్పందించారు. పార్టీని వీడిన నాయకులంతా గతంలో రాహుల్ గాంధీ స్నేహితులేనని వ్యాఖ్యానించారు దీంతో అక్కడ నవ్వులు విరిశాయి. ఖర్గే వ్యాఖ్యకు రాహుల్ గాంధీ స్పందిస్తూ.. సింధియా తన స్నేహితుడు కాదని అన్నారు. రాజకీయాల్లో పైకి స్నేహితులుగా కనిపించే వారు నిజమైన స్నేహితులు కాకపోవచ్చని, శత్రువులుగా కనిపించే వారు కూడా నిజమైన శత్రువులు కాకపోవచ్చని రాహుల్ వ్యాఖ్యానించారు. రాజకీయ సంబంధాలను అంచనా వేయడం అంత సులభం కాదని పేర్కొన్నారు.

ఓటర్ల తొలగింపుపై ప్రచారం అవాస్తవం: తెలంగాణ సీఈవో

హైదరాబాద్, అక్టోబర్ 16:

తెలంగాణలో భారీగా ఓట్లను తొలగించారంటూ జరుగుతున్న ప్రచారంపై సీఈవో సుదర్శన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఓటర్ల తొలగింపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా 73.39 లక్షల మంది ఓటర్ల ఫారాలు అందలేదని.. 2.64 కోట్ల మంది ఓటర్ల ఫారాలు స్వీకరించామని తెలిపారు. ఫారాలు అందిన ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో చేర్చినట్లు చెప్పారు. ఫారాలు అందని వారి పేర్లు ముసాయిదా జాబితాలో లేవన్నారు. బీఎల్‌వో లు ఇంటింటికీ వెళ్లి ఫారాలను సేకరించారని సీఈవో తెలిపారు. ఓటర్లకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఫారాల సమర్పణకు అవకాశమిచ్చామన్నారు. ఫారాలు అందని వారి కోసం క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియ చేపట్టామన్నారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్త ఓటర్లు, యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో



చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు. 73.39 లక్షల మందికి అవకాశం ఇవ్వకుండా తొలగించారన్న ప్రచారం అవాస్తవమని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

ఎస్ఐఆర్‌తో ఓటు హక్కు

తొలగించే ప్రయత్నం

మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అక్టోబర్ 16:




నగరంలోని గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవా లంటే పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జంట నగరాల పరిధిలోని పట్టభద్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకు ండా ముందుకు రావాలని సూచించారు. ఓటు నమోదు ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని.. ఎస్ఐఆర్ ద్వారా జరుగుతున్నా యని తాము ఆరోపిస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై అవగాహన కల్పించేందుకు పార్టీ నాయకులు.. కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించిన ట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులతో చర్చించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగులు, న్యాయ వాదులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

భర్తను హతమార్చి పాముకాటుగా చిత్రీకరణ..

భార్య, ప్రియుడికి మరణశిక్ష!

ఉత్తరప్రదేశ్,అక్టోబర్ 16:

ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో సంచలనం సృష్టించిన భర్త హత్య కేసులో స్థానిక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని భర్తను గొంతునులిమి చంపి, ఆ హత్యను పాముకాటుగా చిత్రీకరించేందుకు యత్నించిన భార్య రవిత, ఆమె ప్రియుడు అమర్‌దీప్‌లకు కోర్టు మరణశిక్ష ఖరారు చేసింది. నేరం జరిగిన ఏడాదిన్నర లోపే న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించడం గమనార్హం. పోలీసులు దర్యాప్తు నివేదిక ప్రకారం... బహుసుమ ప్రాంతంలోని అక్బర్‌పూర్ సాదత్ గ్రామానికి చెందిన అమిత్ కశ్యప్‌ను 2025 ఏప్రిల్ 12 రాత్రి అతని భార్య రవిత, ప్రియుడు అమర్‌దీప్ కలిసి గొంతు నులిమి హత్య చేశారు. ఆ తర్వాత మృతదేహంపై ఒక పామును వదిలిపెట్టి.. అతను పాముకాటు వల్లే మరణించాడని నమ్మించేందుకు నాటకమాడారు. అయితే పోస్టుమార్టం నివేదికలో అమిత్‌ది హత్యేనని తేలడంతో అసలు నిజం వెలుగులోకి వచ్చింది. పోలీసులు నిందితుల కాల్ డేటా రికార్డులను పరిశీలించారు. హత్య జరిగిన రోజునే ఆ ఇద్దరూ 50 సార్లు ఫోన్లో మాట్లాడుకున్నట్లు తేలింది. మరోవైపు శిక్ష ఖరారు చేసే ముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు.. దోషులను సంప్రదించింది. తమ పిల్లలను, వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవాలని కోరుతూ రవిత, అమర్‌దీప్‌లు న్యాయమూర్తి ముందు కన్నీరుమున్నీరుగా



విలపించారు. దర్యాప్తులో భాగంగా 60 రోజుల్లోనే పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. 12 మందికి పైగా సాక్షులను విచారించిన న్యాయస్థానం అక్టోబర్ 7న వారిని దోషులుగా తేల్చి.. తాజాగా మరణశిక్ష విధించింది. మీరట్‌లో ఇటీవల బ్లూ డ్రమ్ హత్య కేసులోనూ మరణశిక్ష పడటం గమనార్హం. అలానే గత మూడు రోజుల్లో మీరట్‌లో నలుగురు దోషులకు మరణశిక్ష పడింది.

రాహుల్ గాంధీ దాదాగిరి చేస్తున్నారా?..

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్, అక్టోబర్ 16:

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీరుపై కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ఎన్నికల అధికారులను లక్ష్యంగా చేసుకుని రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ దేశంలో దాదాగిరి చేస్తున్నారా అని ప్రశ్నించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను వదిలిపెట్టబోమని రాహుల్ అనడం సరికాదన్నారు. దమ్ముంటే ఎన్నికల్లో గెలవాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. దేశంలో ఓట్ చోరీ జరగలేదని, చోరులకు ప్రజలు ఎప్పుడూ ఓటు వేయరని కిషన్‌రెడ్డి




స్పష్టం చేశారు. 'సర్(ఱ×=)'తో సంబంధం లేకుండానే గతంలో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తుచేశారు. ఇదే సమయంలో జాతీయ భద్రతా సలహాదారు (మీఱా) అజిత్ ధోవల్‌ను రాజకీయాల్లోకి లాగడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశ యువత హృదయాల్లో ధోవల్‌కు ప్రత్యేక స్థానం ఉందని, ఆయన పేరు చెబితేనే పాకిస్థాన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతాయని ఆయన తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం గొప్ప వ్యక్తులను వివాదాల్లోకి లాగడం కాంగ్రెస్ పార్టీకి తగదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హితవు పలికారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందేలా చర్యలు

ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచాలి

ఆసుపత్రుల్లో పటిష్ట అగ్నిప్రమాద నివారణ వ్యవస్థ ఉండాలి-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా: ఖైంసా: (మీడియా టుడే టుడే సబ్ ఎడిటర్)అక్టోబర్ 16, 2026

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్న నమ్మకం కలిగేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.శుక్రవారం ఖైంసా పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు ప్రతిరోజూ నమోదయ్యే ఓపీ, ఇన్‌పేషెంట్ విభాగంలో చికిత్స పొందుతున్న రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిర్దిష్ట సమయానికి విధులకు హాజరై రోగులకు నిరంతరాయంగా సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించిన కలెక్టర్, అన్ని వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. డయాలసిస్ కేంద్రం, నవజాత శిశువుల విభాగం, రక్త పరీక్షల గది, మందుల గదితో పాటు ఇతర విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలను సకాలంలో నిర్వహించాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వైద్య సేవలు, మందులు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు.ఆసుపత్రిలో పటిష్టమైన అగ్నిప్రమాద నివారణ వ్యవస్థ అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించి, వాటి పనితీరు, గడువు తేదీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో 24 గంటలూ సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ శశిభూషణ్, మున్సిపల్ కమిషనర్ సంతోష్, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విబిజి రామ్ జీ పథకం ద్వారా అర్హులందరూ ఉపాధి పొందాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ఖైంసా: (మీడియా టుడే సబ్ ఎడిటర్) అక్టోబర్ 16, 2026

విబిజి రామ్ జీ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం ఖైంసా పట్టణంలోని సురలోక గార్డెన్స్ ఫంక్షన్ హాలులో, జోన్ 4, 5 లకు సంబంధించి విబిజి రామ్ జీ పథకం అమలుపై గ్రామీణ స్థాయి సూక్ష్మ ప్రణాళికపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్ నినో వల్ల వ్యవసాయం తీవ్ర ప్రభావానికి లోనైందని అన్నారు. పంటల దిగుబడి తగ్గిపోయిందని, వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు కూడా తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, నీటి సంరక్షణ పద్ధతులను బలోపేతం చేసేందుకు విబిజి రామ్ జీ పథకం ఒక చక్కని అవకాశం అని వివరించారు. జాబ్ కార్డు కలిగిఉన్న ప్రతి ఒక్కరు 125 రోజుల పని దినాలు పొందాలని సూచించారు. దీని ద్వారా పేదలకు ఆర్థిక స్వాంతన చేకూరుతుందని చెప్పారు. విబిజి రామ్ జీ కార్యక్రమం కింద పెద్ద ఎత్తున నీటి సంరక్షణ పనులను చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు, లోటు వర్షపాతం కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోయాయని, జలాశయాల్లో కూడా నీటి లభ్యత తక్కువగా ఉందని, నీటి సంరక్షణ చర్యలు పాటించడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణకు తోడ్పడడం తోపాటు భవిష్యత్తు అవసరాలకు నీటి వనరులను కాపాడినట్లవుతుందని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సుధాకర్, డిఆర్డిఓ విజయలక్ష్మి డిపిఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ తుకారాం, తహసిల్దార్ శశిభూషణ్, ఎంపిడివో పుష్పలత, ఇతర అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, విబిజి రామ్ జీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి సర్పంచ్ ప్రవళిక అరెస్టును తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు

ములుగు జిల్లా తాడ్వాయి అక్టోబర్16(మీడియా టుడే)

తాడ్వాయి సర్పంచ్ ప్రవళిక అరెస్టును ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలపై ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతుకలను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని ఆయన విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నించే వారిపై అణచివేత ధోరణిని అవలంబించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాప్రతినిధులపై అణచివేత ధోరణిని ప్రదర్శిస్తోందని ఆరోపించారు. తాడ్వాయి సర్పంచ్ ప్రవళిక అరెస్టు విషయం తెలిసిన వెంటనే స్పందించి, సంబంధిత ఉన్నతాధికారులతో నేరుగా మాట్లాడినట్లు తెలిపారు. తన జోక్యంతో సర్పంచ్ ప్రవళిక విడుదలకు కృషి చేసినట్లు వెల్లడించారు.

ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడుతాం

అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజాప్రతినిధుల హక్కులకు భంగం కలిగించే చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు.సర్పంచ్ ప్రవళిక అరెస్టుకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపించాలని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.



పీహెచ్‌సీ చుంచుపల్లిలో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో తనిఖీలు -పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి



ములుగు జిల్లా మంగపేట అక్టోబర్16(మీడియా టుడే)

మంగపేట మండలం చుంచుపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గ్రానజ) ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించి, అక్కడి వైద్య సేవలు, పారిశుద్ధ్య పరిస్థితులు, మందుల నిల్వలను పరిశీలించారు.అనంతరం ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలు, రిజిస్టర్లు, వ్యాక్సిన్ల నిల్వ కోసం ఏర్పాటు చేసిన రిఫ్రిజిరేటర్ తదితర అంశాలను పరిశీలించి, వాటి నిర్వహణకు సంబంధించిన వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆరోగ్య కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని పీఓ సూచించారు

రక్తదానం.. సేవా కార్యక్రమాల్లో ముందుండే ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్‌కు అబ్దుల్ కలాం లైఫ్ సేవర్ అవార్డు--2026

20 సార్లు రక్తదానం.. నిరుపేదలకు అండగా నిలుస్తూ సేవా మార్గంలో పయనం

అవార్డు అందుకున్న రోజే 21వ సారి రక్తదానం.. తలసేమియా చిన్నారుల కోసం మరో అడుగు



ములుగు జిల్లా అక్టోబర్16(మీడియా టుడే)

విద్యాబోధనతో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, సేవా కార్యక్రమాలతో ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు గజ్జెల సుమన్‌కు అరుదైన గౌరవం దక్కింది. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని హనుమకొండలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయనకు ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ సేవర్ అవార్డు--2026 అందజేశారు.హనుమకొండలోని రెడ్‌క్రాస్ భవనంలో ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్, యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన సామాజిక సేవకులు, ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్జెల సుమన్ తన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.20 సార్లు రక్తదానం.. మరెందరికో స్ఫూర్తి!ములుగు జిల్లా ఏటూరునాగారం ప్రాంతానికి చెందిన గజ్జెల సుమన్ ప్రస్తుతం హనుమకొండలోని రంగంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నారు. వృత్తిపరంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూనే, సామాజిక బాధ్యతలో భాగంగా రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకు 20 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేయడమే కాకుండా, మరెందరో యువకులు రక్తదానం చేసేలా ప్రోత్సహించారు.నిరుపేదలకు అండగా.. ఆపదలో ఉన్నవారికి చేయూత!రక్తదానంతో పాటు అనేక సేవా కార్యక్రమాల్లో గజ్జెల సుమన్ చురుకుగా పాల్గొంటున్నారు. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా కష్టకాలంలో రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై ఉన్న నిరాశ్రయులు, వృద్ధులకు ఆహార పొట్లాలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.దాతల సహకారంతో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించడంతో పాటు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు, ఆపదలో ఉన్నవారికి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ తన వంతు సేవ చేస్తున్నారు. సమాజంలో అవసరంలో ఉన్నవారిని గుర్తించి వారికి చేయూతనివ్వడం తన బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్నారు.తలసేమియా చిన్నారుల కోసం 21వ సారి రక్తదానం!అబ్దుల్ కలాం లైఫ్ సేవర్ అవార్డు అందుకున్న అనంతరం గజ్జెల సుమన్ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని 21వ సారి రక్తదానం చేశారు. అవార్డు అందుకున్న రోజే రక్తదానం చేయడం ఆయనకు రక్తదానం పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.గతంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా రోటరీ క్లబ్ నేషనల్ బిల్డర్ అవార్డుతో పాటు పలు సంస్థల నుంచి పురస్కారాలు అందుకున్నారు.పలువురి చేతుల మీదుగా అవార్డు ప్రదానంఈ అవార్డును ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆసంద్ దేవనూరి, సహవ్యవస్థాపకుడు జమ్ముల వీరారెడ్డి, గౌరవ సలహాదారుడు సాధు నరసింహారెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డీటీఓ ఆకవరం శ్రీనివాస్ కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ జగదీష్ బాబు, సామాజికవేత్తలు పెద్ది వెంకటనారాయణ గౌడ్, పెద్ది ఆంజనేయులు తదితరులు అందజేశారు.గజ్జెల సుమన్ సాధిస్తున్న విజయాల పట్ల రంగంపేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. అనంతలక్ష్మితో పాటు ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.విద్యాబోధన ఒకవైపు.. రక్తదానం మరోవైపు.. నిరుపేదలకు సేవ ఇంకోవైపు.. ఇలా తన జీవితాన్ని సమాజ హితం కోసం అంకితం చేస్తున్న గజ్జెల సుమన్ సేవలు పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. సేవకు గుర్తింపు లభించినా, ఆ సేవను కొనసాగించడమే తన లక్ష్యమన్నట్లుగా ఆయన ముందుకు సాగడం అభినందనీయం.

ములుగులో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపు ప్రక్రియ పూర్తి

జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా అక్టోబర్16(మీడియా టుడే)




ములుగు మున్సిపాలిటీ పరిధిలో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు లక్కీ డ్రా ప్రక్రియ పూర్తయిందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.శుక్రవారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో లక్కీ డ్రా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 41 బార్ల ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయగా, అందులో ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఒక బార్‌కు అవకాశం కల్పించారు. దీనికి సంబంధించి సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 12 వరకు దరఖాస్తులు స్వీకరించగా, మొత్తం 376 దరఖాస్తులు అందాయి.వీటికి నిర్వహించిన లక్కీ డ్రాలో 349 టోకెన్ నంబరు గల దరఖాస్తుదారుడు బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు బతుకమ్మ కానుక అందజేసిన సర్పంచ్

నూతన వస్త్రాలు,పదివేల రూపాయలు అందజేత

మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్

. మర్కుక్ అక్టోబర్ 16 మీడియా టుడే



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగను సందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ నూతన వస్త్రాలు మరియు 10,000 రూపాయల నగదును అందజేశారు.సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు అభినందనీయమని, పండుగ సందర్భంగా వారిని గౌరవించుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుట్ట కిష్టయ్య, పందెమైన కుమార్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్లో రూ. 400ల కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా

రెండు ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్

రెవెన్యూ అధికారుల వినతి మేరకు హైడ్రా చర్యలు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 16:

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మాదాపూర్లోని ఖనమేట్ గ్రామంలో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. ఆక్రమణదారుల చేతిలో ఉన్న రూ. 400 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని గురువారం కాపాడింది. 2 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు హైడ్రా చర్యలు తీసుకుంది. ఈ భూమిని కబ్జా చేసిన వాళ్లకు కోర్టులో కూడా చుక్కెదురైంది. ఈ భూమిని కాపాడడానికి రెవెన్యూ అధికారులుప్రయత్నించినప్పుడు ప్రతిఘటన ఎదురయ్యింది. అక్కడ ప్రహరీ నిర్మించి ఆక్రమించగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. అయినా ఎప్పటికప్పుడు ఆక్రమించడానికి ఒకరితో ఒకరు పోటీపడ్డారు. తాజాగా 2 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమి చుట్టూ ఆక్రమణ దారులు బ్లూ షీట్స్ ఫెన్సింగ్ వేశారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులు హైడ్రాను ఆశ్రయించారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు హైడ్రా అధికారులు గురువారం రంగంలోకి దిగి ఆక్రమణదారులు వేసిన బ్లషీట్లను తొలగించారు. రెండు ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేశారు. అలాగే ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ రెవెన్యూ అధికారుల సమక్షంలో హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి

వైష్ణవ్ అక్టోబర్ 16



జమ్మికుంట మండలం కేంద్రంలో కోరపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు 11వ తేదీన కరీంనగర్ దీ= అంబేద్కర్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి జా+ఖీ ఖ-14 ఎతీం బాల బాలికలు సెలెక్షన్ లు జరిగాయి .. ఈ పోటీల లో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి లు .1) పి.అక్షర శ్రేష్ఠ తరగతి 2) పి. సాయి నవిత శ్రేష్ఠ3) పి. సాయి మణితేజ శ్రేష్ఠ తరగతి లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి, వ్యాయమ విద్యా ఉపాధ్యాయులు +. శ్రీను తెలిపారు , ఈ పోటీలు16-10-2026నుండి 18-10-2026 వరకు మహబూబ్ నగర్ జిల్లా భగీరథ కాలని మహబూబ్ నగర్ లో జరుగనున్నాయి. విద్యార్థుల ఎంపిక పట్ల ఉపాధ్యాయని ,ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ రజిత, సర్పంచ్ మధుసూదన్, మండల విద్యాధికారి యం. హేమలత ,ఉప సర్పంచ్ రాజు యాదవ్ ,లు హర్షం వ్యక్తం చేశారు గ్రామ యువకులు ,గ్రామప్రజలు అభినందించారు...

దేవీ నవరాత్రుల సందర్భంగా వృద్ధులకు అన్నదానం

- గణేష్ కుమార్ ఈదుల సేవా కార్యక్రమం



రంగారెడ్డి జిల్లా (జె నరేందర్ మీడియా టుడే ప్రతినిధి) వనస్థలిపురం, హైదరాబాద్ । 16-10-2026

వనస్థలిపురంలోని వినాయక ఓల్డ్ ఏజ్ హోమ్‌లో దేవీ నవరాత్రుల సందర్భంగా వృద్ధులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఎన్ ఎస్ యూ ఐ , యూత్ కాంగ్రెస్ నాయకుడు గణేష్ కుమార్ ఈదుల నిర్వహించారు. పండుగ వేళ వృద్ధుల మధ్య గడుపుతూ, వారికి భోజనం అందించి మానవత్వం, సేవాభావాన్ని చాటుకున్నారు.సూర్యాపేట జిల్లా నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన గణేష్ కుమార్ ఈదుల చేపట్టిన ఈ కార్యక్రమం వృద్ధుల పట్ల గౌరవం, సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచింది. పండుగలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, సమాజంలోని వృద్ధులు, నిరుపేదలు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచే సందర్భాలుగా మారాలని ఈ సేవా కార్యక్రమం చాటిచెప్పింది.వృద్ధులకు భోజనం అందించడం ద్వారా వారి పట్ల ఆప్యాయతను వ్యక్తం చేసిన గణేష్ కుమార్ ఈదుల, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తన వంతు సహకారం అందించారు.వృద్ధుల సేవే నిజమైన మానవత్వం సేవా స్ఫూర్తితో ముందుకు మీ గణేష్ కుమార్ ఈదుల.

గంగారం తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి:

గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 16 న్యూస్



గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని గంగారం తండాలో మునావత్ పూజిత నరేష్ దంపతుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్ఆర్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంతింటి కల నెరవేరుతోందని గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం లభించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.గంగారం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 25 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను చేపడుతుండటం ఆనందంగా ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్,్ అ ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు ఎం. రవి, ఎం. మోహన్, ఎం. ధర్మ, ఎం. దేవా, ఎం. జ్యోతి, గోపి, శ్రీనివాస్, ఎం. రాజేష్, ఎం. నీలియా, ఎం. భాస్కర్, ఎం. లక్ష్మి, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో తీవ్ర నీటి ఎద్దడి అధికారుల నిర్లక్ష్యంపై బీజేపీ ఆగ్రహం

మూడు రోజులకోసారి నీటి సరఫరాతో ప్రజలకు ఇబ్బందులు

- సమస్యలు పరిష్కరించకుంటే జీహెచ్ఎంసీ కార్యాలయాల బిగ్బంధం

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 16 న్యూస్

జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొనడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ రాష్ట్ర కన్వీనర్, కోఆపరేటివ్ సెల్ తెలంగాణ కోలన్ శంకర్ రెడ్డి ఆరోపించారు. మూడు రోజులకోసారి మాత్రమే నీటిని సరఫరా చేయడం వల్ల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు తాగునీటి సమస్యలు ఎదురవుతున్నా సంబంధిత వాటర్ వర్క్స్, సర్కిల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బోర్‌వెల్స్ నిర్వహణ, దోమల బెడద నివారణ వంటి సమస్యలపై కూడా అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దీంతో స్థానిక ప్రజలు నిత్యావసర అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నీటి సరఫరా, పారిశుద్ధ్యం, దోమల నివారణ వంటి మౌలిక సమస్యలను పరిష్కరించడంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే విఫలమయ్యారని కోలన్ శంకర్ రెడ్డి విమర్శించారు.వెంటనే సమస్యలను పరిష్కరించాలిబడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో నెలకొన్న నీటి ఎద్దడిని వెంటనే పరిష్కరించాలని, బోర్‌వెల్స్ నిర్వహణపై దృష్టి సారించాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేపట్టాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో సంబంధిత కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని కోలన్ శంకర్ రెడ్డి హెచ్చరించారు.

గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్

ఎస్ఐపై వచ్చిన ఆరోపణలపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 16



గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ థర్డ్ డిగ్రీ చేసినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఎస్ఐ శ్రీకాంత్ ను ఏఆర్ హెడ్ క్వార్టర్స్ కి అటాచ్ చేయడం జరిగిందని, ఈవిషయానికి సంబంధించి విచారణ నిమిత్తం వేములవాడ డీఎస్పీ ని విచారణ అధికారిగా నియమించామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితె ఒక ప్రకటనలో తెలిపారు.గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ ని లక్ష్యంగా చేసుకొని అసత్య ప్రచారాలు చేస్తూ "ఎక్డం న్యూస్" పత్రికలో వరుస కథనాలు వచ్చిన నేపథ్యంలో పోతురి శేఖర్, రాతిపల్లి సంపత్ లపై గంబిరావుపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.అనంతరం వారిని అరెస్టు చేసి తేదీ 13.10.2026 రోజున పోలీస్ స్టేషన్ లో థర్డ్ డిగ్రీ ప్రయోగించి రిమాండ్ కి తరలించారని గంబిరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ అధికారిగా వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు ను నియమించడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈనేపథ్యంలో ఎస్ఐ శ్రీకాంత్‌ను తక్షణమే ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేయడం జరిగిందని,విచారణ అధికారి సమర్పించే తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని, విచారణలో ఏ అధికారి తప్పు చేసినట్లు తేలినా శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు

జనగణన సిబ్బందికి కలెక్టరేట్లో శిక్షణ కార్యక్రమం

నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే సబ్ ఎడిటర్)అక్టోబర్ 16, 2026



జిల్లా ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో భారత జనాభా గణన -2027 కు సంబంధించి మున్సిపాలిటీ, తహసీల్దార్ కార్యాలయాల్లోని చార్జ్ క్లర్క్ లు, టెక్నికల్ అసిస్టెంట్లకు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం రెండవ దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత జనగణన సిబ్బందికి వివిధ అంశాల్లో క్షుణ్ణంగా శిక్షణ ఇచ్చారు. జనగణన ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండి, ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి గంగారెడ్డి, డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్ తెలంగాణ డి.వి. రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భాజపా కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముట్టడి



మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 16

భారతీయ జనతా పార్టీ మండల శాఖ, కిసాన్ మోర్చల ఆధ్వర్యంలో మండలంలోని విద్యుత్ అధికారి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన 24 గంటలకు విద్యుత్తును అందించాలని, అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలని, రైతుల పంట పొట్ట దశలో ఉన్న సమయంలో సమయపాలన లేకుండా విద్యుత్తు రావడం, పోవడం జరుగుతుందని ఈ విద్యుత్ కోతలను నివారించాలని సంబంధిత కార్యాలయ సిబ్బందికి మెమోరండం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, కణతాల అశోక్ రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి మంద నరసింహా ముదిరాజ్, బృందాలను రాములు, బచ్చు శ్రీనివాస్, మైసోళ్ళ పెద్ద మత్స్యగిరి, ఆనంద్, పద్మా రెడ్డి, అనిల్, మండల పదాధికారులు రంజిత్ రెడ్డి, నాగరాజు, లోడే లింగస్వామి గౌడ్, దయాకర్, వెంకటేశం, యువ మోర్చ మండల అధ్యక్షుడు మైసోళ్ళ చిన్న మత్స్యగిరి, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు ఎర్రబోలు జంగయ్య, ఎల్లంకి మురళి, రాజేశ్వర చారి, జనార్దన్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రిపురారం ఊర చెరువు, నాగయ్య కుంట ఆక్రమణలు తొలగించాలి

ఆర్డీవోకు బీజేపీ నాయకుల వినతి



త్రిపురారం, అక్టోబర్ 16 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం గ్రామంలోని ఊర చెరువు, నాగయ్య కుంట చెరువుల ఆక్రమణలను తొలగించి, చెరువులను పరిరక్షించాలని కోరుతూ బీజేపీ త్రిపురారం మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యను ప్రజావాణిలోనూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పార్టీ నాయకులు తెలిపారు.చెరువులు, కుంటలు గ్రామాల భవిష్యత్తుకు జీవనాధారాలని, వాటి పరిరక్షణతోనే భూగర్భజలాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి కొరత తీవ్రం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.చెరువుల ఆక్రమణల సమస్యపై సంబంధిత అధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు."మన ఊరు -- మన చెరువు" అనే నినాదంతో గ్రామంలోని చెరువులు, కుంటలను పరిరక్షించేందుకు ప్రజలంతా ముందుకు రావాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు.

నిరసనలు మరియు ఆందోళనలను కవర్ చేసే (వార్తలు సేకరించే) జర్నలిస్టుల కోసం భారత ప్రెస్ కౌన్సిల్ కొన్ని కొత్త నియమాలు / మార్గదర్శకాలను ఆమోదించింది.

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 16:


ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, నిరసనలు మరియు ప్రదర్శనల కవరేజీని క్రమబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అక్టోబర్ 14, 2026న జరిగిన తన సమావేశంలో, నిరసనలు మరియు ప్రదర్శనలను కవర్ చేసే పాత్రికేయుల కోసం ప్రత్యేక మార్గదర్శకాలను ఆమోదించింది.ఈ మార్గదర్శకాలు పాత్రికేయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు తోడ్పడటంతో పాటు, మీడియా సిబ్బంది భద్రతను పెంపొందించడం, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌ను ప్రోత్సహించడం మరియు పాత్రికేయులు, మీడియా సంస్థలు, అలాగే చట్ట అమలు సంస్థల మధ్య మెరుగైన సమన్వయాన్ని నెలకొల్పే లక్ష్యంతో రూపొందించబడ్డాయి.

హరితహారంపై దాడి పచ్చదనంపై కక్ష

మొక్కలను విరగొట్టిన రాంరెడ్డి, కర్ణాకర్ రెడ్డిలపై

కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్


మార్కుక్ అక్టోబర్ 16 మీడియా టూ డే



సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇటీవల నాటిన హరితహార మొక్కలపై కొందరు కక్ష కట్టారు. ప్రభుత్వ నిధులతో, గ్రామ పంచాయతీ శ్రమతో ఇటీవల నాటిన హరితహారం మొక్కలను దుండగులు కావాలనే విరగొట్టి పర్యావరణ విధ్వంసానికి పాల్పడ్డారు. గ్రామ శివారులోని దుర్గమ్మ గుడి వద్ద నాటిన మొక్కలను రాంరెడ్డి కర్ణాకర్ రెడ్డి అనే వ్యక్తులు మొదళ్లతో సహా విరగొట్టి ధ్వంసం చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బతికి చిగురిస్తున్న మొక్కలు ఇప్పుడు నేలకొరిగి వాడిపోయాయి.తెలంగాణను హరిత తెలంగాణగా మార్చేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ మొక్కలు నాటిస్తుంటే కొందరు బాధ్యతారాహిత్యంగా కావాలనే కక్షతో మొక్కలను నరకడం దారుణమని, ఇది క్షమించరాని నేరమని గ్రామస్తులు మండిపడుతున్నారు.పచ్చదనాన్ని నాశనం చేస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని దెబ్బతీస్తున్న వారిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

అచ్చంపేట 100 పడకల ఆసుపత్రిలో వైద్యుల కొరత.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 16):



అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా పేద ప్రజలకు వైద్యం అందించడానికి ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసింది. వైద్యుల కొరతతో పేదలకు వైద్యం అందాన్ని ద్రాక్షగా మారింది సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ 14 పోస్టులకు 13, డిప్యూటీ సివిల్ సర్జన్ 6, పోస్టులకు 5 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డెంటల్ సర్జన్, ఫిజియోథెరపీ నిపుణులు అసలు లేరు. దీంతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి పట్టణంలోని వంద పడకల ఏరియా ఆసుపత్రికి వైద్యులను నియమించాలని ఆస్పత్రికి వచ్చే రోగులు కోరుతున్నారు.

నల్లమల మహా బతుకమ్మ--2026 నిర్వహణపై సమీక్ష సమావేశం

అచ్చంపేటలో ఘనంగా నల్లమల మహా బతుకమ్మ -2026 వేడుకలు నిర్వహించేందుకు సన్నాహాలు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 16):

అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ ఏమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోఊ ఈ నెల 18వ తేదీ అనగా (ఆదివారం) నాడు అచ్చంపేట పట్టణంలోని పార్కు వద్ద నిర్వహించనున్న నల్లమల మహా బతుకమ్మ--2026 కార్యక్రమానికి సంబంధించి మెప్మా, ఆర్ పి ఎస్ ప్రతినిధులు, మరియు మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించిన అనంతరం బతుకమ్మ వేడుకల నిర్వహణ, మహిళల భాగస్వామ్యం, కార్యక్రమ ఏర్పాట్లు తదితర అంశాలపై టీపీసీసీ ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చర్చించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మన సంస్కృతి మన గౌరవం... బతుకమ్మ మన తెలంగాణ ఆత్మగౌరవమని అన్నారు.అచ్చంపేట నియోజకవర్గంలోని మహిళలందరికీ, ఆడపడుచులందరికీ నల్లమల మహా బతుకమ్మ--2026 వేడుకలకు హృదయపూర్వక ఆహ్వానం తెలుపుతూ.. మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటుతూ, పూల పండుగ బతుకమ్మను అందరం కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకుందాం. మహిళలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

నాయీ బ్రాహ్మణుల కులవృత్తి పరిరక్షణకు స్వచ్ఛంద బంద్‌కు పిలుపు

అశ్వినాపురం సర్కిల్ వద్ద శాంతియుత నిరసనకు రాపర్తి రవీందర్ నాయీ విజ్ఞప్తి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 16 న్యూస్ :





తరతరాలుగా నాయీ బ్రాహ్మణులు కొనసాగిస్తున్న సంప్రదాయ కులవృత్తిని, వృత్తిదారుల జీవనోపాధిని పరిరక్షించాలని వనస్థలిపురం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు రాపర్తి రవీందర్ నాయీ కోరారు. నాయీ బ్రాహ్మణుల కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఉపాధికి భంగం కలగకుండా సంబంధిత ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సంఘం పెద్దలు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తరతరాలుగా నాయీ బ్రాహ్మణులు సమాజానికి సేవలందిస్తూ తమ కులవృత్తి ద్వారా జీవనం సాగిస్తున్నారని, అయితే ప్రస్తుతం కొంతమంది పెట్టుబడిదారుల ఆధిపత్యంతో సంప్రదాయ వృత్తిదారుల ఉపాధి దెబ్బతింటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ వృత్తికి సంబంధించిన సమస్యలను ప్రస్తావించినప్పుడు జీవో ఉందా అని ప్రశ్నించడం బాధాకరమన్నారు. నాయీ బ్రాహ్మణుల వృత్తికి సుదీర్ఘ చరిత్ర, సామాజిక ప్రాధాన్యత ఉన్నాయని పేర్కొన్నారు.తమ పోరాటం ఏ మతానికి, ఏ కులానికి వ్యతిరేకం కాదని, కేవలం తమ జీవనోపాధిని కాపాడుకోవడం కోసమేనని స్పష్టం చేశారు. నాయీ బ్రాహ్మణుల న్యాయమైన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు.నేడు నాయీ బ్రాహ్మణుల స్వచ్ఛంద బంద్‌కు పిలుపుకులవృత్తి పరిరక్షణ, వృత్తిదారుల హక్కుల సాధనలో భాగంగా 2026 అక్టోబర్ 16న నాయీ బ్రాహ్మణుల స్వచ్ఛంద బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాపర్తి రవీందర్ నాయీ తెలిపారు. వనస్థలిపురం డివిజన్‌లోని సుమారు 600 సెలూన్ దుకాణాల యజమానులతో పాటు ఎల్‌బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని నాయీ బ్రాహ్మణ వృత్తిదారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి, అశ్వినాపురం సర్కిల్ వద్ద నిర్వహించే శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.ఈ పోరాటానికి రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు, ఎల్‌బీ నగర్ నియోజకవర్గ సంఘం పెద్దలు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వృత్తిదారుల ఐక్యతే తమ బలమని, తమ హక్కుల సాధన కోసం పోరాటాన్ని శాంతియుతంగా, చట్టబద్ధంగా కొనసాగిస్తామని తెలిపారు."మా వృత్తి -- మా హక్కు. మా జీవనోపాధి -- మా ఆత్మగౌరవం" అనే నినాదంతో నాయీ బ్రాహ్మణులందరూ ఐక్యంగా ముందుకు రావాలని రాపర్తి రవీందర్ నాయీ పిలుపునిచ్చారు.

కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు సార్ మృతి బాధాకరం



జూలూరు కోదాడ, అక్టోబర్ 16 (మీడియా టుడే)-:

కోదాడ పట్టణంలో కెమిస్ట్రీ బోధకులుగా ప్రసిద్ధి చెందిన కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు కన్నుమూయడం బాధాకరమని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, జూలూరు గౌరీ శంకర్ అన్నారు. ఆయన ఇంటిపేరు మాదాల అన్న విషయం ఆనాటి సమాజానికి అంతగా తెలియదని కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు గానే పిలవబడ్డారని గుర్తు చేశారు.హైదరాబాదులోని మాదాపూర్ ప్రైవేట్ హాస్పటల్ లో ఆయన పార్థివదేహానికి శుక్రవారం నాడు జూలూరు నివాళులర్పించారు. కెమిస్ట్రీ బోధకునిగా ఆయన వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దారని తెలిపారు. ఆనాటి కె.ఆర్.ఆర్ డిగ్రీ కాలేజీ విద్యార్థి సలహాదారుడిగా ఉండి ఆర్ట్స్ సైన్స్ కామర్స్ విభాగాల విద్యార్థులందరికీ చిర పరిచితుడిగా నిలిచిపోయారని ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. .. సంతాపం తెలిపిన వారిలో కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు, కె.ఆర్. ఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ సి. పి. కె చౌదరి, సీనియర్ జర్నలిస్ట్ గంధం బంగారు, మొగలాయి కోట వాసి బుచ్చిరెడ్డి ఉన్నారు.

పంటల కొనుగోలులో పారదర్శకత పాటించాలి

రైతులకు మద్దతు ధర అందించాలి- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా: భైంసా మీడియా టుడే సబ్ ఎడిటర్
అక్టోబర్ 16, 2026

పంటల కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు పంటలు విక్రయించేందుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు.శుక్రవారం భైంసా పట్టణంలోని మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంటల కొనుగోలు ప్రక్రియ, తూకం విధానం, రైతులకు కల్పిస్తున్న సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ధాన్యం తూకంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. రైతులకు నష్టం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.అనంతరం పంటలు విక్రయించేందుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి, కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు.ఈ తనిఖీలో తహసీల్దార్ శశిభూషణ్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఆరోగ్య సిబ్బంది

ఇబ్బందుల్లో రోగులు!

పెద్దదేవులపల్లి ఆస్పత్రికి సిబ్బంది ఆలస్యంగా వస్తున్నారంటూ ప్రజల ఆవేదన



త్రిపురారం అక్టోబర్ 16 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)

త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాల్సిన సిబ్బంది సమయానికి ఆస్పత్రికి రాకపోవడంతో వైద్య సేవల కోసం వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, సంబంధిత అధికారులు స్పందించి ఆస్పత్రి పనివేళల్లో సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం పవిత్రమైన భాగ్యం

రాష్ట్ర ప్రజల సంక్షేమం,ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించే శక్తిని రాష్ట్ర ప్రభుత్వానికి కలగాలని జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు కోరిన మంత్రి వాకిటి శ్రీహరి




గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 16)

ఎల్‌నినో ప్రభావం నుంచి రైతాంగం,ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని జోగులాంబ అమ్మవారిని ప్రార్థించినట్లు రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.శుక్రవారం దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అలంపూర్‌లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి, రాష్ట్ర ప్రభుత్వం తరపున కుటంబసమేతంగా శ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో పాటు విఘ్నేశ్వర స్వామికి అభిషేకం చేశారు అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,పట్టు వస్త్రాలు సమర్పించారు.అర్చకులు అమ్మవారి ప్రసాదం శేషవస్త్రాన్ని అందజేసి ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ..శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామివార్ల దసరా శరన్నవరాత్రుల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తనకు ఎంతో పుణ్యప్రదమైన అవకాశమని పేర్కొన్నారు.పేదలు,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మవారు మరింత శక్తి,సామర్థ్యాలను ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఎల్‌నినో ప్రభావాలు తగ్గి,రాష్ట్రంలో అనుకూల వాతావరణ పరిస్థితులు నెలకొని,సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని శ్రీ జోగులాంబ అమ్మవారిని ప్రార్థించినట్లు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.రైతాంగం మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వ్యవసాయ రంగం సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రకృతి ప్రతికూల ప్రభావాల నుంచి ఉపశమనం పొందాలని అమ్మవారి ఆశీస్సులు కోరినట్లు పేర్కొన్నారు. రాష్ట్రం సస్యశ్యామలంగా మారి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సరిత,ఆలయ ఈవో దీప్తి,స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన జయ దుర్గా అమ్మవారు

అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి వర్యులు శ్రీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల మీడియా టుడే-అక్టోబర్ 16

జగిత్యాల పట్టణంలోని విద్యానగర్‌లో జయ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక సరస్వతీ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జయ దుర్గా అమ్మవారు సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించి, విద్యాదేవత ఆశీస్సులు అందించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అన్నప్రసాద దాతగా హైకోర్టు అడ్వకేట్ అజయ్ రెడ్డి వ్యవహరించారు. మాజీ మంత్రి వర్యులు శ్రీ తాటిపర్తి జీవన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.ఈ కార్యక్రమంలో వెంట జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు , జున్ను రాజేందర్, జయ దుర్గా సేవా సమితి నిర్వాహకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, దాసరి దామోదర్, నలువాల శ్రీకాంత్, దాసరి శేఖర్ ,అలిశెట్టి కిషన్, బిట్టు, గాదె కార్తీక్, సింగారావు, నడిపి గంగారాం, ఫణిభూషణ్, ప్రసన్న, శ్రీరామ్, భగీరథ, నలువాల భగీరత్, అలిశెట్టి సాయిభూషణ్, సాయి, హరీష్, తిరుపురం రాంచందర్, ద్యావనపెల్లి శంకర్, మాధురి, ఆయన్స్, ఆధ్వి తదితరులు, యువజన సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎల్ నినోను ఎదుర్కొనేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి

ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులు వరి వేయవద్దు - నీటి వృథాను అరికట్టాలి

ఉపాధి పనులు ప్రణాళిక ప్రకారం చేయాలి

తెలంగాణ జలసిరి పనులు ముమ్మరంగా పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , అక్టోబర్ 16

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వివిధ శాఖల అధికారులు పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపకల్పన పై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, భూగర్భ జల శాఖ, ఎన్ పీ డీ సీ ఎల్, మిషన్ భగీరథ, గ్రామీణ అభివృద్ధి శాఖ, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి తదితర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రాజెక్టులలో నీటిమట్టాలు క్రమంగా తగ్గడం.. భూగర్భ జలాలు రాను రాను తగ్గుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. వ్యవసాయ అధికారులు సూచన మేరకు రైతులు వరి వేయవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికార సూచనల మేరకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు కూరగాయలు, పప్పు దినుసులు, ఆయిల్ ఫామ్ తదితర పంటల సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు మండలాల వారీగా నీటి వనరుల లభ్యత ఆధారంగా పంటలు సాగు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ జలసిరి కింద బోర్ వెల్ రీఛార్జి గుంతలు, పామ్ పాండ్, మ్యాజిక్ సోక్ పిట్ తదితర పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కూలీలకు వీబీజీ రామ్ జీ కింద నిర్దేశిత లక్ష్యం మేరకు ఉపాధి పనులు చేయించాలని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని, యంత్రాలు ఇతర ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఆయా మునిసిపాలిటీలు, గ్రామపంచాయతీలకు అవసరమైన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. అలాగే నీటి వృథాను అరికట్టాలని సూచించారు. అన్ని నల్లాలకు ఆన్ ఆఫ్ స్విచ్లు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఆయా మున్సిపాలిటీల, గ్రామపంచాయతీ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. భూగర్భ జల శాఖ అధికారులు జలాల లభ్యత, నీటి మట్టాలపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ పీడీసీఎల్ అధికారులు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవాలకు అవసరమైన గడ్డి, నీటి తొట్టిల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామ పంచాయతీల్లో నీటి తొట్టిల నిర్వహణ, మరమ్మత్తు, నీటిని నింపడం అంశాలను జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. గడ్డి పెంపకానికి కావలసిన అన్ని విత్తనాలు ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇప్పుడు ఉన్న వాతావరణ పరిస్థితులు, భవిష్యత్తు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని, వైద్యం, మందులు ఇవ్వాలని సూచించారు. సమావేశంలో ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్జల్ బేగం, ముఖ్య ప్రణాళిక అధికారి సంపత్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, జిల్లా వైద్య అధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, డీపీఓ వీర భద్రయ్య, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, భూగర్భ జల, మిషన్ భగీరథ, నీటి పారుదల శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

నాన్ కెడస్ట్రాల్ రిసర్వే, ఎంజాయ్మెంట్ రీ సర్వే పనుల పరిశీలన

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ



జగిత్యాల,/ మెట్ పెల్లి - మీడియా టుడేఅక్టోబర్ 16..

శుక్రవారం మెట్ పెల్లి మండలం లోని మేడిపెల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే, ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని సూచించారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ– సర్వే నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం లో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్, సంబంధిత అధికారులు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

శివుడి కుమార్తె పోచమ్మ.. ఏడుగురు అక్కాచెల్లెళ్లతో కొలువైన క్షేత్రం!







నిర్మల్ జిల్లా (లిమిడియా టుడే సబ్ ఎడిటర్
విలాస్)అక్టోబర్:16 :2026

అడెల్లిలో నేటి నుంచి గంగనీళ్ల జాతర.. బాజా భజంత్రీల నడుమ గోదావరికి అమ్మవారి ఆభరణాలుదక్షిణ భారతదేశంలో అతి పెద్ద మహా పోచమ్మ దేవాలయం అడెల్లి పోచమ్మ. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని మహా పోచమ్మ దేవస్థానంలో గంగనీళ్ల జాతర శనివారం నుంచి రెండు రోజులపాటు వైభవంగా జరగనుంది. నూతన ఆలయ నిర్మాణం పూర్తయిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న ఈ జాతరకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం అమ్మవారి ఆభరణాలను గోదావరి నదికి తీసుకెళ్లి, ఆదివారం పవిత్ర జలాలతో శుద్ధి చేసి తిరిగి ఆలయానికి తీసుకురానున్నారు. బాజా భజంత్రీల నడుమ గోదావరికి పయనంజాతరలో భాగంగా శనివారం ఉదయం అడెల్లి గ్రామంలోని అమ్మవారి సేవాదారుల ఇంటి నుంచి ఆభరణాలను ఆలయానికి తీసుకువస్తారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆభరణాలను వెండి కడువలో ఉంచి, బాజా భజంత్రీల నడుమ కాలినడకన గోదావరి నదికి బయలుదేరుతారు.అడెల్లి నుంచి సారంగాపూర్ మండలంలోని యాకర్పల్లి, వంజర్, ప్యారమూర్ గ్రామాల మీదుగా, దిలావర్పూర్ మండలంలోని కదిలి, మాటేగాం, భన్సాపల్లి, కంజర్ గ్రామాల గుండా ఈ పాదయాత్ర సాగనుంది. అనంతరం సంగ్వి సమీపంలోని గోదావరి నది వద్దకు చేరుకుంటారు. అక్కడ రాత్రి బస చేసి, ఆదివారం ఉదయం అమ్మవారి ఆభరణాలను పవిత్ర జలాలతో శుద్ధి చేస్తారు.

ఆదివారం ఆలయానికి ఆభరణాల చేరిక

ఆదివారం గోదావరి నది వద్ద ప్రత్యేక కార్యక్రమాలు పూర్తిచేసుకున్న అనంతరం అదే మార్గంలో తిరుగు ప్రయాణం ప్రారంభిస్తారు. సాయంత్రానికి అడెల్లి ఆలయానికి చేరుకుంటారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత అమ్మవారికి ఆభరణాలను అలంకరించనున్నారు. ఈ సంప్రదాయ కార్యక్రమాన్ని భక్తులు పవిత్రమైన ఆచారంగా భావిస్తారు.

శివుడి కుమార్తెగా పోచమ్మ.. స్థలపురాణం

అడెల్లి శ్రీ మహా పోచమ్మ క్షేత్రానికి సంబంధించిన స్థలపురాణం స్థానికంగా ప్రాచుర్యంలో ఉంది. పూర్వం ఈ ప్రాంతంలో తీవ్ర కరువు, అనారోగ్య సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెబుతారు. ఆపదల నుంచి కాపాడాలని ప్రజలు శివుడిని ప్రార్థించగా, ఆయన తన కుమార్తె అయిన పోచమ్మను ఈ ప్రాంతానికి పంపినట్లు స్థానికుల విశ్వాసం.

తెలంగాణతోపాటు మహారాష్ట్ర నుంచి భక్తులు

అడెల్లి శ్రీ మహా పోచమ్మను దర్శించుకునేందుకు ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలతోపాటు మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యంగా జాతర సమయంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు ఆసక్తి చూపుతారు. గంగనీళ్ల జాతరలో భాగంగా అమ్మవారి ఆభరణాలను గోదావరి నదికి తీసుకెళ్లి తిరిగి ఆలయానికి తీసుకురావడం ఈ క్షేత్ర సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది.

ఏడుగురు అక్కాచెల్లెళ్లతో కొలువైన అమ్మవారు

ఈ క్షేత్రంలోని గర్భాలయంలో మహా పోచమ్మతోపాటు ఏడుగురు అక్కాచెల్లెళ్లుగా పూజలందుకునే దేవతలు కొలువై ఉన్నారు. బ్రహ్మాణి, మహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, ఇంద్రాణి, చాముండి దేవతలను భక్తులు ఆరాధిస్తారు. ప్రధాన అమ్మవారితోపాటు సప్తమాతృకలుగా పూజలందుకునే ఈ దేవతల సన్నిధి క్షేత్రానికి ప్రత్యేకతగా నిలుస్తోంది.

అమ్మవారు స్నానమాచరించే పవిత్ర కోనేరు

ఆలయానికి నైరుతి దిశలో ఉన్న పవిత్ర కోనేరు ఈ క్షేత్రానికి మరో ప్రత్యేకత. స్థానిక విశ్వాసం ప్రకారం, అమ్మవారు ప్రతిరోజూ ఈ పవిత్ర కోనేటిలో స్నానమాచరిస్తారని భక్తులు నమ్ముతారు. ఈ కోనేటిలో స్నానం ఆచరిస్తే అనారోగ్య సమస్యలు తొలగి ఆరోగ్యం మెరుగుపడుతుందని భక్తుల విశ్వాసం.అంతేకాకుండా, కోనేటి పవిత్ర జలాలతో బోసం పండి మహా పోచమ్మ అమ్మవారికి సమర్పించడం ఇక్కడి సంప్రదాయంగా కొనసాగుతోంది. భక్తులు ఈ ఆచారాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తూ అమ్మవారిని ఆరాధిస్తారు. కోనేరులో స్నానం ఆచరించడం, ఆ నీటితో బోసం తయారుచేసి సమర్పించడం ఈ క్షేత్రంలోని ప్రత్యేక ఆచారాలుగా నిలుస్తున్నాయి.

జాతరకు ఏర్పాట్లు.. పోలీసు బందోబస్తు

జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, రద్దీ నియంత్రణ, రాకపోకల నిర్వహణపై సంబంధిత అధికారులు, ఆలయ నిర్వాహకులు దృష్టి సారించనున్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు, ఏఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్తోపాటు పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నారు.జాతర ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయ ఈవో భూమయ్య తెలిపారు. రెండు రోజులపాటు జరిగే గంగనీళ్ల జాతరలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందనున్నారు.

పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ కార్డులు సత్వరమే మంజూరు చేయాలి

టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

జిల్లా కలెక్టర్ కు టి జె ఎఫ్ జర్నలిస్టుల బృందం వినతి



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం : జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు రెండవ విడతలో విడుదల కావలసిన అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు డిమాండ్ చేశారు. ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను టి జే ఎఫ్ జర్నలిస్టుల బృందం శుక్రవారం కలిసి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... పెండింగ్ లో ఉన్న పెద్ద పత్రికలు, మీడియం, చిన్న పత్రికలు, అదేవిధంగా కేబుల్ చానల్స్, డెస్క్ జర్నలిస్టులకు మంజూరు కావాల్సిన అక్రిడేషన్ కార్డులను సకాలంలో ఇవ్వకుండా ఐ అండ్ పి ఆర్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని,అక్రిడేషన్ కమిటీ సమావేశంలో తీర్మానం చేసిన కూడా ఇంతవరకు కార్డులు ఇవ్వకుండా జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. దాదాపు జిల్లాలో 290 కి పైగా అక్రిడేషన్ కార్డులు ఇంకా మంజూరు కావాల్సి ఉందని, అనేక ఆటంకాలు సృష్టిస్తూ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ.. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులను సత్వరమే మంజూరు చేయాలని అక్కడే ఉన్న డిపిఆర్ఓ గౌస్ పాషా ను ఆదేశించారు. కాలయాపన చేయకుండా సకాలంలో అక్రిడేషన్లు ఇవ్వాలని, కేబుల్, డెస్క్ జర్నలిస్టులకు, అదేవిధంగా బిగ్ పేపర్లకు, మీడియం, స్మాల్ పేపర్లలో ఇంకా పెండింగ్ లో ఉన్న వారందరికీ తక్షణమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు,ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మందుల ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి,భాస్కర్, మందటి వెంకటరమణ, అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఫోటోగ్రాఫర్ రాజు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు,పానకాలరావు, ప్రభాకర్ రెడ్డి,జీవన్ రెడ్డి,పులి శ్రీను,రేపాక యాదగిరి, నగర కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు యలమందుల జగదీష్,కరీష అశోక్, జిల్లా నాయకులు మోహన్, కె.వి, సాయి, కళ్యాణ్, నాగరాజు, తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ ,ఇసంపల్లి వెంకటేశ్వర్లు,బి.అప్పారావు, కూరపాటి నరేష్ ,మహిళ ప్రతినిధులు రోజా, మాధవి, కిరణ్మయి, రవి, పెంటి వెంకటేశ్వర్లు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

వీరేష్ మృతికి ఎస్ఐ నందికర్ కారణం

హత్య కేసు నమోదు చేయాలి

పౌర హక్కుల సంఘం, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్



గద్వాలజిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 16)

గద్వాల జిల్లా ధరూర్ మండలం బూరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురువ వీరేష్ మృతికి కారణమైన ధరూర్ ఎస్ఐ నందికర్పై హత్య కేసు నమోదు చేసి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పౌర హక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా శాఖతో పాటు పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.పొలం వద్ద జరిగిన వివాదంలో వీరేష్పై ధరూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదైందని, ఈ క్రమంలో ఎస్ఐ నందికర్ విచారణ పేరుతో తనను తీవ్రంగా కొట్టారని వీరేష్ ఆరోపించినట్లు సంఘం నాయకులు తెలిపారు.మనస్తాపానికి గురైన వీరేష్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా, చికిత్స పొందుతూ మృతి చెందాడని పేర్కొన్నారు.“నా చావుకు ధరూర్ ఎస్ఐ నందికర్ కారణం” అంటూ వీరేష్ మాట్లాడిన వీడియోను మరణ వాంగ్మూలంగా పరిగణించి,ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి ఎస్ఐ నందికర్పై ఎఐ హత్య కేసు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ డిమాండ్ చేసిన వారిలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.డి. సుభాన్ ఉపాధ్యక్షుడు మహాదేవ్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర ప్రభాకర్,తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్,ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి జమీచేడు కార్తీక్, పీవైఎల్ అధ్యక్షుడు బీరెలి దానయ్య, పీడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు హలీమ్ బాషా, చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రేవతి తదితరులు ఉన్నారు.

ఉమ్మడి జిల్లాలో “ ఖాకీల జులుం..? బెంబేలెత్తుతున్న ప్రజలు .!



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :
మీడియా టుడే , అక్టోబర్ 16 :

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఖాకీ ల జులుం కొనసాగిసున్నారు అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు కరీంనగర్ రూరల్ మండలం లో “ ఖాఖీ ల కర్కశత్వం “ కలకలం సృష్టిస్తోంది. అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ, లేవలేని స్థితిలో ఉన్న వృద్ధుడిని భూ కబ్జా చేశారంటూ స్టేషన్కు తరలించడం వివాదాస్పదంగా మారింది. ఉమ్మడి జిల్లాలో గంభీరావుపేట ఎస్ఐ జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి సస్పెన్షన్కు గురైన ఘటన జరిగి 24 గంటలు గడవకముందే మరో ఎస్ఐ ఓ వృద్ధుడి పట్ల వ్యవహరించిన తీరు సంచలనం సృష్టిస్తోంది. దీంతో పోలీసు శాఖపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ రూరల్ మండలం వల్లంపహాడ్కు చెందిన వయోవృద్ధుడు వోడ్నాల నర్సయ్య తీవ్ర అనారోగ్యంతో వారం రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. బుధవారం డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. అనారోగ్యంతో మంచం మీద నుంచి లేవలేని స్థితిలో ఉన్న నర్సయ్యను కుటుంబ సభ్యులు ఇంట్లో ఉంచి పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. ఈ సమయంలో కరీంనగర్ రూరల్ ఎస్ఐ లక్ష్మారెడ్డి రమ్మంటున్నాడంటూ శ్రీనివాస్ అనే వ్యక్తి ఆ వృద్ధుడి వద్దకు వచ్చి చెప్పాడు. దీంతో కంగారుపడిన నర్సయ్య.. తన కుమారుడు లేడని, వచ్చాక చెబుతానని చెప్పినా, అలా కుదరదని, స్టేషన్కు రావాల్సిందేనని చెప్పి ఓ ఆటోలో వృద్ధుడిని స్టేషన్కు తీసుకెళ్లాడు.స్టేషన్కు వెళ్లిన తర్వాత ఆ వృద్ధుడికి మూత్రం ఆగకపోవడంతో కూర్చున్న చోటే మూత్ర విసర్జన చేసినట్లు తెలుస్తోంది. దీంతో వృద్ధుడి ఆరోగ్య పరిస్థితిని గమనించిన పోలీసులు తప్పు చేశామని సరిదిద్దుకునేందుకు తిరిగి వృద్ధుడిని ఇంటికి చేర్చేందుకు సిద్ధపడ్డారు. ఈలోగా వృద్ధుడి కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చి చూసే సరికి నర్సయ్య కనిపించలేదు. దీంతో కంగారు పడిన కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో గత రాత్రి ఓ కానిస్టేబుల్ నర్సయ్య ను బైక్ పై ఎక్కించుకుని ఇంటికి తీసుకు వచ్చాడు. ఇది చూసిన కుటుంబీకులు ఆ కానిస్టేబుల్ ను నిలదీశారు . ఎప్పై తీసుకురమ్మంటే తీసుకెళ్ళానని ఆ కానిస్టేబుల్ చెప్పాడు . దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు మాకు సమాచారం ఇవ్వకుండా ఎలా తీసుకెళ్తారని ప్రశ్నించారు. మంచంపై నుంచి లేవలేని స్థితిలో ఉన్న వృద్ధుడు భూకబ్జా చేస్తాడా ? అని ఆయనను నిలదీశారు . ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ

రాజీ మార్గం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :
మీడియా టుడే, అక్టోబర్ 16:

చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి నవంబర్ 21వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, రాజీ మార్గం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ అన్నారు. శుక్రవారం జిల్లా కోర్టు హాల్ లో సిరిసిల్ల మరియు వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి .పి.నీరజ మట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (ఖూఖూా) ఆదేశాల మేరకు నవంబర్ 21రోజున ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని, తమ కేసులను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీమతి.బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి సిరిసిల్ల, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పి. లక్ష్మణాచారి, సిరిసిల్ల, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవునూరి రమాకాంతరావు, పిట్టల మనోహర్ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

శివాజీ నగర్ లో ఘనంగా దసరా నవరాత్రి వేడుకలు



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 16:

శివాజీ నగర్ లో దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శివాజీ నగర్ పార్కు వద్ద ప్రతిష్టించిన అమ్మవారు రోజుకో రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. స్థానిక కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా, శుక్రవారం సరస్వతి దేవి అలంకరణతో పూజలు అందుకున్నారు. అమ్మవారి మండపం ఆవరణలో సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. శరన్నవరాత్రి ప్రత్యేక పూజల్లో కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

24గంటలు కరెంట్ ఇస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చాక

6గంటలే మాత్రమే ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రాష్ట్రవ్యాప్తంగా కరెంట్ కోతలు.. ఎండిపోతున్న పంటలు.. సింగరేణిని సంక్షోభంలోకి నెట్టి తెలంగాణను చీకట్లోకి నెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజం



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 16 :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని, రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతులకు నిరంతర విద్యుత్ అందించలేని పరిస్థితి నెలకొనడం, పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం కాంగ్రెస్ పాలనలోని వైఫల్యాలకు నిదర్శనమని ఆయన అన్నారు.హుజురాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ సంక్షోభం, రైతుల సమస్యలు, సింగరేణి సంస్థ పరిస్థితి, ప్రభుత్వ విధానాలపై పలు ప్రశ్నలు సంధించారు.రైతులకు కరెంట్ కోతలు.. ఎండిపోతున్న పంటలుతెలంగాణ రాష్ట్రంలో ఒకప్పుడు రైతులకు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదని కౌశిక్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో కరెంట్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సరైన సమయంలో నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తుంటే, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించడం ప్రభుత్వ బాధ్యత కాదా? రైతుల కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని నిలదీశారు.ఎల్‌నినో కాదు.. ప్రకృతి వైపరీత్యం కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం!విద్యుత్ సమస్యలకు ప్రకృతి వైపరీత్యాలను సాకుగా చూపిస్తూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయకూడదని కౌశిక్ రెడ్డి అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను సమర్థంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు రాష్ట్ర విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు అనేక చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. నేడు విద్యుత్ సరఫరాపై ప్రజల్లో ఆందోళన నెలకొనడానికి కారణాలేంటి? ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సింగరేణి భవిష్యత్తును సంక్షోభంలోకి నెడుతున్నారా ?తెలంగాణకు ఆర్థికంగా కీలకమైన సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. సింగరేణి సంస్థ బలోపేతం కావడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఆదాయం, కార్మికుల సంక్షేమం, భవిష్యత్తు ప్రణాళికలపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సింగరేణి విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలు సంస్థ భవిష్యత్తుకు, కార్మికుల ప్రయోజనాలకు అనుకూలంగా ఉండాలని అన్నారు.సింగరేణి బొగ్గు ఉత్పత్తి, విద్యుత్ అవసరాలు, సంస్థ నిర్వహణకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని, కార్మికుల హక్కులను కాపాడాలని కౌశిక్ రెడ్డి కోరారు.విద్యుత్ రంగంపై శ్వేతపత్రం విడుదల చేయాలితెలంగాణ విద్యుత్ రంగం ప్రస్తుత పరిస్థితిపై ప్రభుత్వం సమగ్ర నివేదిక విడుదల చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ ఉత్పత్తి ఎంత ఉంది? రాష్ట్ర అవసరాలు ఎంత? విద్యుత్ కొనుగోళ్లకు ఎంత ఖర్చు చేస్తున్నారు? విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు కారణాలేమిటి? అనే అంశాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు.గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన విద్యుత్ ప్రాజెక్టులు, విద్యుత్ సరఫరా వ్యవస్థ, వ్యవసాయానికి అందించిన విద్యుత్‌పై వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని కోరారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేయడం కాకుండా, ప్రస్తుత ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించాలని అన్నారు.విద్యుత్ అధికారులను బలిచేసి బాధ్యతల నుంచి తప్పించుకోలేరువిద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు అధికారులపై నెపం నెట్టి ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోవడం సరికాదని కౌశిక్ రెడ్డి అన్నారు. విద్యుత్ సరఫరా సజావుగా జరిగేలా చూడటం, అవసరమైన వనరులను సమకూర్చడం, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించి, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న విద్యుత్ కోతలను తక్షణమే నివారించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ హయాంలో విద్యుత్ రంగం.. అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణను విద్యుత్ రంగంలో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేసిందని కౌశిక్ రెడ్డి అన్నారు. రైతులకు వ్యవసాయ విద్యుత్, గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరా, పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ అందుబాటులో ఉండేలా గత ప్రభుత్వం చర్యలు తీసుకుందని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగంలో తలెత్తుతున్న సమస్యలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఎందుకు పెరుగుతున్నాయి? రైతులకు నిరంతర విద్యుత్ ఎందుకు అందడం లేదు? సింగరేణి సంస్థ భవిష్యత్తుపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నలు1. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలు ఎందుకు పెరుగుతున్నాయి?2. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమవుతోంది?3. విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు అసలు కారణాలేమిటి?4. సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితి, భవిష్యత్తు ప్రణాళికలపై ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదు?5. విద్యుత్ ఉత్పత్తి, కొనుగోళ్లు, పంపిణీ వ్యయాలపై సమగ్ర వివరాలు ఎందుకు వెల్లడించడం లేదు?6. రైతులు పంటలు సాగు చేయడానికి అవసరమైన విద్యుత్, నీరు అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?7. విద్యుత్ రంగంలో గత ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి ఏమిటి?8. విద్యుత్ సమస్యలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా?తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా, రాష్ట్రంలోని రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు.రైతులకు నిరంతర విద్యుత్ అందించాలి, పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలి, సింగరేణి సంస్థను బలోపేతం చేయాలి, విద్యుత్ రంగంపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలి అని ఆయన కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ కాలం గడపడం మానుకోవాలి. తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడుతూ, విద్యుత్ రంగాన్ని పటిష్టం చేసి, ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు ఈ సమావేశం లో మాజీ ౦ఎ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, డీసీబీ వైస్ చెర్మన్ పింగిళి రమేష్ ,తిరుపతి రావు,ఇంద్రసేన రెడ్డి, జూఖిఎం చైర్మన్ సంపత్ రావు ,పొనగంటి సంపత్ ,మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి ,వెంకటేష్ ,తిరుపతి రెడ్డి మాజీగ్రూజ లక్ష్మణ్ రావు ,గందె శ్రీనివాస్ ,కొలిపాక శ్రీనివాస్ ,మున్సిపల్ చైర్మన్ దిలీప్, వైస్ చైర్మన్ జావీద్ ,కౌన్సిలర్లు ,మాజీ కౌన్సిలర్లు ,సర్పంచ్లు మాజి సర్పంచ్లు మాజీ ఎంపీటీసీ లు దీ=ూ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి

ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజల భాగస్వామ్యం కీలకం

రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్

సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,అక్టోబర్ 16.

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు, భూగర్భ జలాల తగ్గుదల నేపథ్యంలో భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర యువజనాభివృద్ధి, పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి వాణి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, నీటి వృథాను అరికట్టడంతో పాటు అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఎల్‌నినో పరిస్థితులను సమర్థంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ శాఖల సమన్వయంతో పాటు ప్రజలు, రైతుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.శుక్రవారం గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో అదనపు కలెక్టర్ టి.ఎల్. సంగీతతో కలిసి వాణి ప్రసాద్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. గ్రామంలో సాగవుతున్న పత్తి, కంది, టమాట పంటలను పరిశీలించి, పత్తి సాగు చేస్తున్న రైతు బాల్‌రెడ్డితో మాట్లాడి పంటల పరిస్థితి, నీటి లభ్యత, సాగు వివరాలను తెలుసుకున్నారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు సూచించారు. ప్రతి రైతు పొలంలో ఫామ్ పాండ్స్ నిర్మించుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు తెలిపారు.వీబీ-జీ రామ్‌జీ పథకం కింద పనిదినాలను సద్వినియోగం చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని, అవసరమైన చోట పంట విరామం పాటించేలా రైతులను ప్రోత్సహించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, రానున్న రోజుల్లో ఎదురయ్యే నీటి సమస్యలపై ప్రజలకు వాస్తవిక పరిస్థితులను వివరించాలని తెలిపారు.అనంతరం గుమ్మడిదల తహసీల్దార్ కార్యాలయంలో సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలకు చెందిన సంబంధిత అధికారులతో వాణి ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పంటల పరిస్థితి, వర్షపాతం, తాగునీటి వనరులు, విద్యుత్ సరఫరా, పశుగ్రాసం లభ్యత, భవిష్యత్తులో తలెత్తే సమస్యలను ఎదుర్కొనేందుకు రూపొందించాల్సిన ముందస్తు కార్యాచరణ ప్రణాళికపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం పొలాల్లో ఉన్న పంటలు చేతికొచ్చే వరకు వాటిని కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాబోయే యాసంగి సీజన్‌లో నీటి లభ్యత, భూగర్భ జలాల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని రైతులు ఆరుతడి పంటలు ఎంపిక చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నీటి లభ్యతను అంచనా వేయకుండా వరి సాగు చేసి రైతులు నష్టపోకుండాచూడాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలవారీగా పంటల పరిస్థితిని పరిశీలించి, పంటల రక్షణకు రైతులకు తగిన సూచనలు అందించాలన్నారు. జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థాయి, బోర్లలో నీటి లభ్యత, విద్యుత్ సరఫరా పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ రైతులకు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు.గ్రామాలవారీగా తాగునీటి అవసరాలు, నీటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని వాణి ప్రసాద్ సూచించారు. వ్యవసాయ, నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నీటి సరఫరాలో వృథాను అరికట్టి, నీటిని పొదుపుగా వినియోగించుకునేలా వాటర్ రిసోర్సెస్ కమిటీలకు అవగాహన కల్పించాలని, గ్రామస్థాయిలో నీటి సంరక్షణకు సంబంధించిన తీర్మానాలు



చేయించాలని తెలిపారు.రాబోయే 10--15 రోజులు పంటల రక్షణకు కీలకమని పేర్కొంటూ, అవసరమైన ప్రాంతాల్లో పంటలకు తగిన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రతి వారం సంయుక్త సమీక్ష సమావేశం నిర్వహించాలని తెలిపారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో పశుగ్రాసానికి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా పశుగ్రాసాన్ని నిల్వ చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పశుగ్రాసం వృథా కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల అదనపు కలెక్టర్లు సంగీత, లక్ష్మి కిరణ్, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి, గుమ్మడిదల తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు

బతుకమ్మ పండుగ వేళ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

రూ.5.45 కోట్ల నిధులతో 109 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం - పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

వచ్చే ఏడాది సొంతింట్లో బతుకమ్మ సంబరాలు -ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు

ప్రకృతి మార్పులతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు -రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా గోవిందరావుపేట అక్టోబర్16(మీడియా టుడే)



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా జరుగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బతుకమ్మ పండుగ వేళ రెండో విడత లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్నామని, వచ్చే ఏడాది వారు తమ సొంతింట్లో బతుకమ్మ సంబరాలను వైభవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు.శుక్రవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి మండల పరిధిలోని 13 గ్రామాలకు చెందిన 109 మంది లబ్ధిదారులకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.5.45 కోట్ల నిధులతో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ సొంత నివాసం లేక ఇబ్బందులు పడుతున్న పేదలను గుర్తించి, వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ములుగు నియోజకవర్గంలో మొదటి విడతలో సుమారు ఐదు వేల ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలోనూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత విడతలో ఇండ్లు రాని అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.పేదలందరికీ సొంత నివాసం ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. పునాది స్థాయి నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లుల చెల్లింపులు ప్రారంభమవుతాయని తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న లబ్ధిదారులకు ప్రారంభ నిర్మాణ ఖర్చుల కోసం సంఘాల ద్వారా రూ.లక్ష రుణం పొందే అవకాశం ఉందని వివరించారు.ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను స్థానికంగా అందుబాటులో ఉంచేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. లబ్ధిదారుల వివరాలను ధ్రువీకరించి, నిబంధనల ప్రకారం ఇసుక అందించేలా జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు, తహసీల్దార్ చర్యలు చేపట్టాలని కోరారు. సర్పంచులు లబ్ధిదారులకు అండగా నిలిచి, ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా దగ్గరుండి సహకరించాలని సూచించారు.కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించామని, వాటికి సంబంధించిన క్షేత్రస్థాయి పరిశీలనను పూర్తి చేసి తదుపరి చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. గృహాలకు ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలతో ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఉపాధి హామీ పథకం కింద వంద రోజుల పనులను పెద్ద ఎత్తున కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. పని పరిమాణాన్ని బట్టి రోజుకు సుమారు రూ.310 వరకు కూలి పొందే అవకాశం ఉందన్నారు. పండుగ అనంతరం గ్రామాల్లో ఉపాధి పనులు విస్తృతంగా చేపట్టేలా సర్పంచులు చొరవ చూపాలని కోరారు. ఈ పనులతో కూలీలకు ఆదాయం సమకూరడంతో పాటు గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రకృతి మార్పుల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇటువంటి పరిస్థితుల్లో అధికారులు ప్రజలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా సీనియర్ మహిళల కబడ్డీ జట్టు ఎంపికలు పూర్తి




సిద్దిపేట, అక్టోబర్ 16 ,మీడియా టుడే:

సిద్దిపేట జిల్లా సీనియర్ మహిళల కబడ్డీ జట్టు ఎంపికలు ఈరోజు నిర్వహించారు.ఈ ఎంపికల్లో సుమారు 60 మంది క్రీడాకారిణులు పాల్గొనగా, ప్రతిభ ఆధారంగా 21 మందిని శిక్షణ శిబిరానికి ఎంపిక చేశారు.శిక్షణ శిబిరం అక్టోబర్ 21 నుండి 27 వరకు నిర్వహించనుండగా, అక్టోబర్ 28 నుండి 31 వరకు ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల కబడ్డీ పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుంది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, ఎస్సీ సంతోష్ ,ప్రధాన కార్యదర్శి శివకుమార్, మద్దూరు మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుజాత, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంపంగి రాజు, కోశాధికారి సత్యం, సంయుక్త కార్యదర్శులు శ్రీకాంత్, కరుణాకర్, నరేంద్రబాబు, మహేష్, రమ్య, శిరీష్, సభ్యులు సంపత్ కిషన్, యాదగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 16



దేవి నవరాత్రులు పురస్కరించుకొని శుక్రవారం శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారిని ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బసవరాజ్ సారయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఫౌండర్ ఢ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణమండపంలో ఆయనకు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారి చిత్రపటంతో ఘనంగా ఆశీర్వదనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పాత్రపై సమగ్ర విచారణ జరపాలి

బాధ్యులుగా తేలిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.

రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలి.

ఆరోపణలు ఎదుర్కొన్న పోలీసులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి.

వీరేష్ కుటుంబానికి న్యాయం చేసి ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించాలి..

తెలంగాణ రక్షణ సేన (౦=౦) పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్ కుమార్.

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 16)

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం బూరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురువ వీరేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపి, వీరేష్ మరణానికి బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రక్షణ సేన గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ! నాయకులు, కార్యకర్తలు మృతుడి కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఆసుపత్రి ముందు భారీ నిరసన చేపట్టి వీరేష్ మృతదేహాన్ని రోడ్డుపై ఉంచి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ:న్యాయం కోసం ధరూర్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన వీరేష్ ను విచారణ పేరుతో పోలీసులు స్టేషన్ కు పిలిపించి దాడి చేసి అవమాన పరచడంతో మనస్థాపం చెంది అవమానం భరించలేక నిషేధిత మందు సేవించి ఆత్మహత్యయత్నం చేసుకుని మృతి చెందిన బూరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కురువ వీరేష్ మరణానికి దారితీసిన పరిస్థితులను వెలికితీసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు పలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు.రేష్‌పై పోలీసులకు ఫిర్యాదు ఎప్పుడు అందింది? ఎవరు ఫిర్యాదు చేశారు? ఫిర్యాదును ఎవరు స్వీకరించారు? జనరల్ డైరీ (జీడీ)లో ఎప్పుడు నమోదు చేశారు? ఆన్‌లైన్‌లో ఏ తేదీ, ఏ సమయంలో నమోదు చేశారు? అనే వివరాలను బహిర్గతం చేయాలని ఫిర్యాదు, జీడీ ఎంట్రీ, ఆన్‌లైన్ నమోదు రికార్డుల ప్రతులను అందుబాటులో ఉంచాలని కోరారు. అదేవిధంగా, ఈ వ్యవహారంలో రాజీ పత్రాన్ని ఎవరు తయారు చేశారు? కుటుంబ సభ్యుల నుంచి ఖాళీ తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకుని తమకు అనుకూలంగా రాజీ పత్రం రూపొందించారన్న ఆరోపణల్లో వాస్తవమెంత? ఆ పత్రాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారా? చేస్తే ఎప్పుడు చేశారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపి, రాజీ పత్రం ప్రామాణికతను నిర్ధారించాలని డిమాండ్ చేశారు.వీరేష్‌పై ఎఫ్ఐఆర్ ఎప్పుడు, ఏ సమయంలో నమోదు చేశారు? ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేశారా? లేక వీరేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన అనంతరం కేసు నమోదు చేశారా? అనే విషయాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎఫ్ఐఆర్ నమోదులో జాప్యం జరిగి ఉంటే అందుకు గల కారణాలను వెల్లడించాలని, కేసుకు సంబంధించిన ఫిర్యాదు సహా అన్ని రికార్డుల ప్రతులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. వీరేష్‌ను ఏ కారణంతో పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు? అందుకు సంబంధించిన ఫిర్యాదు లేదా జీడీ ఎంట్రీ ఉందా? ఈ వ్యవహారంలో రాజకీయ నాయకుల ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా? అనే కోణాల్లోనూ విచారణ జరపాలని కోరారు. వీరేష్‌ను స్టేషన్‌కు తీసుకువచ్చిన సమయం, ఆ సమయంలో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది వివరాలు, అందుబాటులో ఉన్న సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు.రేష్ మరణానికి ముందు పోలీసుల వేధింపులు ఎదురయ్యాయని, వాటి కారణంగానే ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడని, అనంతరం మరణించాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని తెలిపారు. కురువ వీరేష్ మృతికి కారకులైన గ్రామ సర్పంచ్ ముష్టి విజయ్, బండ్ల విజయ్ సింహారెడ్డితో పాటు ధరూర్ ఎస్ఐ నందికర్, హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్, హోంగార్డు వేణు పాత్రపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను అధికారులు తీవ్రంగా పరిగణించి, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలు నమోదు చేయడంతో పాటు ఘటనకు ముందు, తర్వాత చోటుచేసుకున్న పరిణామాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. మరణ పంచనామా, అందుబాటులో ఉంటే వీరేష్ వాంగ్మూలం, వైద్య నివేదికలు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర ఆధారాలను పరిశీలించి మరణానికి దారితీసిన పరిస్థితులను నిష్పక్షపాతంగా నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.విచారణలో వెల్లడయ్యే వాస్తవాలు, లభించే సాక్ష్యాధారాల ఆధారంగా బాధ్యులుగా తేలిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 108తో పాటు వర్తించే ఇతర చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు సిబ్బంది పాత్రపైనా శాఖాపరమైన విచారణ జరిపి, ఆరోపణలు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా, ఫిర్యాదు, జీడీ ఎంట్రీ, ఎఫ్ఐఆర్, రాజీ పత్రం, పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చిన వివరాలు, సీసీటీవీ దృశ్యాలు, వైద్య రికార్డులు సహా ఘటనకు సంబంధించిన అన్ని ఆధారాలను భద్రపరచాలని డిమాండ్ చేశారు.వీరేష్ మరణంపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా న్యాయబద్ధంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఒక కుటుంబం తమ ఆప్తుడిని కోల్పోయిన ఈ విషాద ఘటనలో బాధ్యులుగా తేలిన వారు చట్టం నుంచి తప్పించుకోకుండా చూడాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వీరేష్ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని వారికి టీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.



సిద్దిపేట జిల్లా కబడ్డీకి మైలురాయి.. కబడ్డీ అకాడమీ మంజూరు



సిద్దిపేట, అక్టోబర్ 16,మీడియా టుడే:

సిద్దిపేట జిల్లా కబడ్డీకి మరో మైలురాయి దక్కింది. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆరు-ఏడు సంవత్సరాలుగా చేస్తున్న కృషికి ఫలితంగా జిల్లాకు బాలురు, బాలికల కబడ్డీ అకాడమీ మంజూరైంది.అదే సమయంలో సిద్దిపేట జిల్లాకు బాలురు, బాలికల కబడ్డీ అకాడమీ మంజూరు కావడం జిల్లా కబడ్డీ చరిత్రలో మైలురాయిగా నిలిచింది. జిల్లా అసోసియేషన్ గత 6-7 ఏళ్లుగా చేస్తున్న సమష్టి కృషికి ఇది గుర్తింపు అని నిర్వాహకులు తెలిపారు.జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి . సంతోష్, చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి చొరవతో గతంలో రూ.10 లక్షలతో రెండు మ్యాట్లు కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు.అకాడమీ మంజూరుకు సహకరించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేశ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డిలకు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ ,ప్రధాన కార్యదర్శి శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ మహిళల కబడ్డీ జట్టు ఎంపికల కార్యక్రమంలో క్రీడాకారులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తూ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్దూరు మాజీ గ్రూజ గిరి కొండల్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుజాత, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంపంగి రాజు, కోశాధికారి సత్యం, సంయుక్త కార్యదర్శులు శ్రీకాంత్, కరుణాకర్, నరేంద్రబాబు, మహేష్, రమ్య, శిరీష్, సభ్యులు సంపత్ కిషన్, యాదగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రయాణికుడిలా మెట్రోలో ప్రయాణించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రో ప్రయాణం

- తోటి ప్రయాణికులతో సరదాగా ముచ్చట్లు



ఆలేరు ఆర్సీ అక్టోబరు16/మీడియా టుడే:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సాధారణ వ్యక్తిలా హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించారు. మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రోలో ప్రయాణిస్తూ తోటి ప్రయాణికులతో సరదాగా ముచ్చటించారు.మెట్రో రైలులో సాధారణ ప్రయాణికుడిలా ప్రయాణించిన ఆయన, ప్రయాణికులతో ఆప్యాయంగా మాట్లాడి సందడి చేశారు. ప్రజల మధ్య సాధారణంగా గడుపుతూ, వారితో కలిసిమెలిసి ముచ్చటించడం ఈ ప్రయాణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వరకు సాగిన ఈ మెట్రో ప్రయాణంలో తోటి ప్రయాణికులతో ఆయన జరిపిన సరదా సంభాషణలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాయి. ప్రజలతో మమేకమవుతూ సాగిన బీర్ల అయిలయ్య మెట్రో ప్రయాణం పలువురి దృష్టిని ఆకర్షించింది.

కంబాలపల్లి మల్లయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత



ఆలేరు ఆర్సీ, అక్టోబరు16/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన కంబాలపల్లి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త, సరస్వతి విద్యాలయం కరెస్పాండెంట్ తొర్ర విష్ణు పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం మల్లయ్య కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాలయం ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్, వార్డు సభ్యులు రాగటి మత్స్యగిరి, నాయకులు కోరే మల్లేష్, ఉగ్గె నరేష్, దిగోజు రమేష్ చారి, తొండల అనిల్, గట్టు రాజు, కోరే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సంఘపాక మల్లేశం కుటుంబానికి1997-1998 పదవ తరగతి బ్యాచ్ 20వేల ఆర్థిక సహాయం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు16/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సంఘపాక మల్లేశం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 1997- 1998 కూరెళ్ళ పాఠశాలలో చదివిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎరుకల స్వామి,చాగంటి రమేష్,మహమ్మద్ దస్తగిరి, మారుపాక మల్లేశం,మహేశ్వర్ రెడ్డి,కోలముత్యం మరియు మాజీ ఎంపీటీసీ సంఘపాక బాల నరసయ్య,కూరెళ్ళ ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్, కూరెళ్ళ నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

మూటకొండూరు మండల కేంద్రంలో దుర్గామాతకు ఘనంగా ప్రత్యేక పూజలు

చండీహోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన

ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు16/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో చండీహోమం నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించారు.ఈ చండీహోమం కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య జరిగిన ఈ పూజా కార్యక్రమంలో అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. ఎలినినో పోయి సమృద్ధిగా వర్షాలు కురిసి కాలం కావాలని కోరారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత నిండిన ఈ కార్యక్రమం భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది.

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడి



ఆలేరు ఆర్సీ, అక్టోబరు16/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని రైతులకు నిరంతరం 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ మోటకొండూరు మండల కేంద్రంలోని కరెంటు సబ్ స్టేషన్ వద్ద మోటకొండూరు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి కరెంట్ ఏఈకి వినతి పత్రం అందజేశారు .ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఆలేరు నియోజకవర్గం ప్రజల ఇబ్బందులు పట్టించుకోకుండా ఎమ్మెల్యే ఢిల్లీలో ధర్నాకు వెళ్తాడని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి సరైన ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో సాగునీరు మరియు విద్యుత్ సక్రమంగా అంధక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మోటకొండూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.30,000/- పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని లేనిపక్షంలో రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. " ఎద్దు ఎడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు,"అని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో పీసరి తిరుమలరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జోరుక ఎల్లేష్, చిర్ర రవీందర్, గాజుల బాలరాజ్ గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల పాండురంగారెడ్డి, యువ మోర్చా జిల్లా నాయకులు భూమండ్ల సతీష్,మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్,మండల కార్యదర్శి సీసా సత్యనారాయణ గౌడ్, మండల బీజేవైఎం అధ్యక్షులు చిన్నం రమేష్, వాకిటి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు పీసరి వెంకటరెడ్డి, బూత్ అధ్యక్షులు బొంగు భాస్కర్,గాజుల బంగారి గౌడ్, సుప్పరి సాయి,పుల్లే నరేష్, జివిలికపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే మదర్ డైరీ లక్ష్యం

కొల్లూరు పాల సంఘం చైర్మన్ ఐలి కృష్ణ గౌడ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు16/మీడియా టుడే:

పాడి రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా నల్లగొండ -- రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహకార యూనియన్ మదర్ డైరీ ముందుకు సాగుతోందని కొల్లూరు పాల సంఘం చైర్మన్ ఐలి కృష్ణ గౌడ్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని కొల్లూరు గ్రామంలో పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు బోనస్ అందజేసి పాడి రంగంలో రైతుల కృషిని అభినందించారు.ఈ సందర్భంగా ఐలి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమం కోసం మదర్ డైరీ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తోందని తెలిపారు. రైతులకు పశువుల దాణాను సబ్సిడీపై అందజేస్తున్నామని, గతంతో పోలిస్తే పాల ధరలను కూడా పెంచడం జరిగిందని పేర్కొన్నారు. పాల ఉత్పత్తిదారులకు ఆర్థికంగా చేయూతనందించడంతో పాటు, పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పాడి రైతులు నాణ్యమైన పాలను ఉత్పత్తి చేస్తూ సహకార రంగాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా మదర్ డైరీ నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. రానున్న రోజుల్లో జాతీయ పాడి అభివృద్ధి మండలి (ఎన్‌డీడీబీ) సహకారంతో పాడి రైతులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రైతులకు మెరుగైన సేవలు అందించడం, పశుపోషణ ఖర్చులను తగ్గించడం, పాల ఉత్పత్తిని పెంచడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా బోనస్ పంపిణీ చేయడం పాడి రైతుల్లో ఆనందాన్ని నింపిందని, పండుగ వేళ రైతులకు ఆర్థిక ప్రోత్సాహం అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పాల సంఘం అభివృద్ధికి సహకరిస్తున్న రైతులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగామ సుధా శ్రీపాల్ రెడ్డి, పాల కేంద్రం మేనేజర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గాజుల దశరథ,



మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య, గ్రామ పెద్దలు, మాజీ పాల సంఘం చైర్మన్ పిల్లమరి శంకరయ్య, సంఘం డైరెక్టర్లు అర్చన, బిక్షపతి, కమలమ్మ, గాజుల కొమరమ్మ, గంగదారి రామకృష్ణ,యాదపాక శ్రీకాంత్, గ్రామానికి చెందిన పలువురు పాల ఉత్పత్తిదారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా అమృతుల్య బెల్లం చాయ్ షాప్ ప్రారంభోత్సవం




ఆలేరు ఆర్సీ, అక్టోబరు16/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద పల్లెర్ల గ్రామానికి చెందిన లోడి శివ నూతనంగా ఏర్పాటు చేసిన "అమృతుల్య బెల్లం చాయ్ షాప్" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్, పిఏసిఎస్ సీఈఓ యాస కిరణ్ రెడ్డి,శివాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,వార్డు సభ్యులు సోముల రజిత యాదగిరి, రాగటి మత్స్యగిరి, బూడిద శేఖర్, గట్టు విశాల్ మరియు లోడి నర్సయ్య, నంగూనూరి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాకలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ- వెంకటేష్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు16/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ-వెంకటేష్, ఉపసర్పంచ్ గొట్టం విజేందర్ రెడ్డి, వార్డు సభ్యుల చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ స్మార్ట్ కార్డులు ఇస్తుందని ఇవి పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరమని ఆమె అన్నారు. రేషన్ కార్డు ద్వారా బియ్యము, నిత్యవసర వస్తులతో పాటు ఇతర సంక్షేమ పథకాలు ప్రయోజనాలు కూడా పొందవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదె సోమిరెడ్డి,బండ వీరమల్లయ్య, మోతే మైసయ్య, చాడ రాజు, చిరబోయిన రమేష్,మల్ల సత్తయ్య,సొంటెం భవాని,పైసా సంతోష, రాగం కర్ణాకర్, వల్లెపు పరుశరాములు, బండపల్లి మహేష్, కుమ్మరిండ్ల లక్ష్మి, అరుణ, విజయలక్ష్మి, నర్సింహులు, ఏల్లయ్య, ఐలయ్య,రేషన్ కార్డు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటానికి విజయం.. మీర్‌పేట్--ప్రశాంతి హిల్స్ రోడ్డు మరమ్మతులు పూర్తి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 16 న్యూస్



: మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని మీర్‌పేట్--ప్రశాంతి హిల్స్ ప్రధాన రహదారి మరమ్మతులు పూర్తయ్యాయి. స్థానిక ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి చేపట్టిన పోరాటం ఫలించడంతో రహదారి సమస్యకు పరిష్కారం లభించిందని బీజేవైఎం స్ట్రీట్ కార్యవర్గ సభ్యుడు చింతల రాఘవేందర్ ముదిరాజ్ తెలిపారు.గత కొంతకాలంగా ఈ ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకునే పరిస్థితి ఏర్పడటంతో రహదారి మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరారు.ఈ నేపథ్యంలో 01-08-2024న జీహెచ్ఎంసీ కమిషనర్, బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లకు వినతిపత్రం అందజేశారు. రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు 45 రోజుల గడువు కోరగా, ఆ గడువులోపే మరమ్మతు పనులు పూర్తి చేశారు.ప్రజా సమస్యపై స్పందించి రహదారి మరమ్మతులు పూర్తి చేసిన జీహెచ్ఎంసీ అధికారులకు, బడంగ్‌పేట్ సర్కిల్ సిబ్బందికి చింతల రాఘవేందర్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఇట్లు: చింతల రాఘవేందర్ ముదిరాజ్‌బీజేవైఎం స్ట్రీట్ కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం.

మహిళల ఆర్థిక స్వావలంబనకు జనగాం ఉపేందర్ చేయూత

శ్రీనివాసపురం గ్రామ మహిళలకు మూడు కుట్టు మిషన్లు, బీపీ, షుగర్ పరీక్షల యంత్రాల అందజేత



ఆలేరు ఆర్సీ, అక్టోబరు16/మీడియా టుడే:

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి, స్వయం ఉపాధితో తమ కాళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్ రెడ్డి ముందుకు వచ్చారు. ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సుమారు రూ.60 వేల విలువైన మూడు కుట్టు మిషన్లను అందజేశారు. వీటితో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడే బీపీ పరీక్ష యంత్రం, షుగర్ పరీక్ష యంత్రాన్ని కూడా అందించారు. మహిళల సంక్షేమం, గ్రామీణ ప్రజల ఆరోగ్యం పట్ల ఆయన చూపిన చొరవను గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగా జనగాం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు బలోపేతం అవుతాయని, సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. మహిళలు ఇతరులపై ఆధారపడకుండా తమకు ఉన్న నైపుణ్యాలను ఉపయోగించుకొని స్వయం ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. కుట్టు మిషన్ల ద్వారా మహిళలు ఇంటి వద్దనే దుస్తులు కుట్టుకుంటూ ఆదాయం సంపాదించుకోవచ్చని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగవచ్చని తెలిపారు.మహిళలకు ఉపాధి కల్పించడం అనేది కేవలం ఆర్థిక సహాయం అందించడం మాత్రమే కాదని, వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపి స్వావలంబన దిశగా నడిపించడమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ, నైపుణ్యం ఉన్న మహిళలకు తగిన అవకాశాలు లభిస్తే వారు మరింత అభివృద్ధి సాధించగలరని అన్నారు. మహిళలు కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందుతూ, మరికొందరికి కూడా ఆదర్శంగా నిలవాలని సూచించారు.అదేవిధంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో బీపీ, షుగర్ పరీక్షల యంత్రాలను అందించినట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో రక్తపోటు, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి వైద్యుల సలహాలు తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సంక్షేమం, ఉపాధి అవకాశాల పెంపు, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తన వంతు సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని జనగాం ఉపేందర్ రెడ్డి తెలిపారు. సమాజంలోని అవసరాలను గుర్తించి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. శ్రీనివాసపురం గ్రామ మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడంతో పాటు ఆరోగ్య పరీక్షల యంత్రాలను సమకూర్చడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగడానికి, గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం వెంకటస్వామి, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలకు ముస్తాబవుతున్న సంగారెడ్డి కింది బజార్ చెరువు కట్ట


ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి,తోపాజి..

సదాశివపేట మండలం రేజింతల్‌లో బతుకమ్మ ఘాట్‌ను ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 16.

సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ చెరువు కట్టపై బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ పరిశీలించారు. కట్ట పొడవునా చేపడుతున్న విద్యుద్దీపాలంకరణ, కట్ట అంచుల్లో బారికేడ్ల ఏర్పాటు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బతుకమ్మ ఘాట్లను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈసారి బతుకమ్మల నిమజ్జనం కోసం రెండు ఘాట్లను సిద్ధం చేస్తున్నామని, మెట్లకు రంగులు వేస్తున్నామని నిర్వాహకులు వివరించారు. వినాయక నిమజ్జనానికి సంబంధించిన అవశేషాలను పూర్తిగా తొలగించినట్లు మున్సిపల్ సిబ్బంది తెలిపారు.వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా 32 అడుగుల భారీ బతుకమ్మను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. దీని తయారీకి 16 టన్నుల స్టీల్, అలంకరణకు ఎనిమిది టన్నుల పూలను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఐదు డీజే పాయింట్లు, ఘాట్ల వద్ద ఐదు లైటింగ్ టవర్లతో సహా మొత్తం 18 లైటింగ్ టవర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అలాగే 32 అడుగుల స్క్రీన్, లేజర్ లైటింగ్‌తో పాటు చెరువు కట్ట చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులు బొంగుల రవి కూన సంతోష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.రేజింతల్‌లో బతుకమ్మ ఘాట్ ప్రారంభంసదాశివపేట మండలం రేజింతల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్‌ను గురువారం నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్న, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ గడీల ఆశిరెడ్డి, నందికంది సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, ఇక్రిశాట్ సర్పంచ్ అనితా శ్రీనివాస్, మండల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



కీసర పోలీస్ స్టేషన్ కొత్త ఇన్స్పెక్టర్‌గా ఎలక్షన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 16

కీసర పోలీస్ స్టేషన్ కొత్త ఇన్స్పెక్టర్ గా ఎలక్షన్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కంటోన్మెంట్ ఎస్ఓటి ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న తనను కీసరకు బదిలీ చేస్తూ మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలి

- ఎదిర బైపాస్ చౌరస్తాలో రాఘవేంద్ర ట్రేడర్స్ (ఐరన్, హార్డ్‌వేర్, సిమెంట్ షాపు) ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.



మహబూబ్ నగర్, అక్టోబర్ 16(మీడియా టుడే):-

జిల్లా ప్రజలకు వ్యాపారులకు వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందిస్తూ, మెరుగైన సేవలతో వారి నమ్మకాన్ని పొందాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. నగరంలోని ఎదిర బైపాస్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రాఘవేంద్ర ట్రేడర్స్ (ఐరన్, హార్డ్‌వేర్, సిమెంట్ షాపు) ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యాపార రంగంలో నాణ్యత, నమ్మకం, వినియోగదారుల పట్ల బాధ్యత ఎంతో ముఖ్యమని అన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా వస్తువులను అందుబాటులో ఉంచుతూ, వారికి సంతృప్తికరమైన సేవలు అందించాలని సూచించారు. నగరంలో నూతన వ్యాపార సంస్థల ఏర్పాటుతో వాణిజ్య కార్యకలాపాలు విస్తరించడమే కాకుండా స్థానిక ఆర్థిక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, ఈ సంస్థ మరింత దినదినాభివృద్ధి చెంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్లు భానుచందర్ , ప్రవీణ్ కుమార్, ఎస్ శేఖర్, అనుప ఆంజనేయులు, నాయకులు మైత్రి యాదయ్య, తుప్పలి ఆంజనేయులు, గ్యాస్ అంజి, షాపు యజమానులు రజినీకాంత్ రెడ్డి, నవకాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి తో పాటు స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

గండీడ్ మండల ప్రజలకు ఆన్లైన్ సేవలు అందుబాటులో

శ్రీ కృష్ణ డిజిటల్ హబ్ ఇంటర్నెట్ కేఫ్ ఘనంగా ప్రారంభించిన

బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వెన్న ఈశ్వరప్ప



మహబూబ్ నగర్ అక్టోబర్ 16 (మీడియా టుడే):

-మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బి"శ్రీ కృష్ణ డిజిటల్ హబ్ ఁ ఇంటర్నెట్ కేఫ్"ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు, మన ప్రియతమ నేత డా. వెన్న ఈశ్వరప్ప హాజరై రిబ్బన్ కట్ చేసి కేఫ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కేఫ్ నిర్వాహకుడు ఎడ్ల కృష్ణ హృదయపూర్వక అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్. ఈశ్వరప్ప మాట్లాడుతూ.. ప్రస్తుత డిజిటల్ యుగంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆన్‌లైన్ సేవలు, జిరాక్స్, ప్రింటింగ్, ఇంటర్నెట్ సేవలు ఒకే చోట అందుబాటులోకి రావడం ఎంతో అవసరమని, యువతకు ఉపాధి అవకాశాలతో పాటు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 16:

మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌరస్తా వద్ద పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, అర్హులైన పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు సూచించారు. ఓటరు నమోదుకు అవసరమైన వివరాలు, పత్రాలపై పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియలో సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ కో-ఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్ పాల్గొని ఓటరు నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు.

రిపోర్టర్లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ఐ పై క్రిమినల్ చర్యలు, సస్పెండ్ చేయాలి

రాష్ట్ర గవర్నర్, మానవ హక్కుల కమిషన్ కు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి ఫిర్యాదు



జగిత్యాల-మీడియా టుడే- అక్టోబర్ 16:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సైపై వార్త కథనాలు రాస్తే కక్ష పూరితంగా వ్యవహరించి ఇద్దరు రిపోర్టర్లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై శ్రీకాంత్ పై విచారణ జరిపి ఆయనను సస్పెండ్ చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ గవర్నర్, మానవహక్కుల కమిషన్ చైర్మన్ కు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి పిర్యాదు చేశారు. ఎస్సైని సస్పెండ్ చేయాలనీ కోరుతూ మెయిల్ ద్వారా జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఐజెజీఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎన్నం కిషన్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ లకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇద్దరు రిపోర్టర్లు శేఖర్, సంపత్ లను ఎస్ఐ శ్రీకాంత్ అక్రమంగా నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, అధికార దుర్వినియోగం, లంచాల వసూళ్లపై వార్తలు రాసినందుకే కక్షపూరితంగా ఈ దాడి జరిగిందని ఆయన ఆరోపించారు.ఇది పత్రికా స్వేచ్ఛపై దాడి మాత్రమే కాక మానవ హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని, రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ (ఆర్టికల్ 19(1)(ఘ)) కు విరుద్ధమని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అయితే ఎస్సై శ్రీకాంత్ ను జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేసి చేతులు దులుపుకోవద్దని,ఈ ఘటనపై సుమోటోగా కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరిపి, బాధ్యుడైన ఎస్ఐ పై శాఖాపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన పిర్యాదులో కోరారు.బాధిత విలేకరులకు న్యాయం, రక్షణ కల్పించాలని కిషన్ రెడ్డి గవర్నర్, మానవహక్కుల కమిషన్ చైర్మన్ లను కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టుల రక్షణ చట్టం అమలు దిశగా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని ఫిర్యాదులో కోరినట్లు ఆయన తెలిపారు. ఫిర్యాదుతో పాటు దినపత్రికల్లో వచ్చిన వార్త క్లిప్పింగులను జతపరిచినట్లు కిషన్ రెడ్డి వివరిశీచారు.

అక్రిడిటేషన్ కార్డుల జారీలో వివక్ష తగదు

సీఎం సొంత జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల కిరికిరి సిగ్గు చేటు.

జిల్లా-అక్రిడిటేషన్ కమిటీ సమావేశం వెంటనే నిర్వహించాలి

టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్ డిమాండ్.



మహబూబ్ నగర్: అక్టోబర్ 16 మీడియా టుడే ప్రతినిధి:-

మహబూబ్ నగర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ 4వ సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని, దరఖాస్తు చేసుకున్న అందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంలో వివక్ష తగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గండీటి నరసింహులు, జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్, కోశాధికారి ఏముల నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు మూడు విడతలుగా సమావేశాలు నిర్వహించినా కొందరు సీనియర్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు కాలేదని తెలిపారు. సమాచార శాఖ అధికారి తాత్సారం, నిర్లక్ష్యం, మొండి వైఖరి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని ఘాటుగా విమర్శించారు. 'తా పట్టిన కుందేలుకు మూడే కాళ్లు' అన్న చందంగా వ్యవహరిస్తూ గౌరవ అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల అభిప్రాయాలకు విలువ ఇవ్వడం లేదనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు. పెండింగ్ దరఖాస్తుదారులు అందరికీ ఒకే విడతలో ఇవ్వాలని కోరారు. చిన్న పెద్ద పత్రిక చిన్న పెద్ద చానల్ అంటూ వివక్ష సరికాదని అలాగే సమాచార అధికారి తమ పట్ల వివక్ష పాటిస్తున్నారని ఎస్సీ ఎస్టీ జర్నలిస్టులు కొందరు తమ సంఘం దృష్టికి తెచ్చారని తెలిపారు. ఇలాంటి డిస్క్రిమినేషన్ సరికాదని అన్నారు. కనీసం దసరా పండుగ నాటికి దరఖాస్తు చేసుకున్న అందరికీ అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసి వారిలో సంతోషం నింపాలని ఆకాంక్షించారు.

అక్రిడిటేషన్ కార్డులు ఇస్తేనే సరైన వివరణ అవుతుంది

తమ సంఘం తరఫున ఈనెల 7న ప్రజావాణి కార్యక్రమంలో అర్హులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కమిటీ చైర్మన్ గారికి వినతి పత్రం సమర్పించామని తెలిపారు. సదరు వినతికి వివరణ ఇవ్వడం మంచిదైనా అర్హులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇస్తేనే సరైన వివరణ అవుతుందని తెలిపారు.

సీఎం సొంత జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల కిరికిరి సిగ్గు చేటు

రాష్ట్ర వ్యాప్తంగా 32 జిల్లాల పరిధిలో 99శాతం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేశారని, గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారి సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్ జిల్లాలో నిజమైన జర్నలిస్టులకు నేటికీ అక్రిడిటేషన్ కార్డులు అందకపోవడం దురదృష్టకరమన్నారు. ఇంకా దాదాపు 200 మందికి కార్డులు మంజూరు చేయాల్సి ఉందని తెలిపారు.

గడువు ముగిసిన బస్సు పాసు

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పు మేరకు పాత అక్రిడిటేషన్ పై జర్నలిస్టులకు జారీ చేసిన బస్సు పాసు గడువు ఈనెల 15వ తేదీతో ముగిసిందని తెలిపారు. కొత్త కార్డులు జారీ చేసి అందుబాటులోకి వచ్చేవరకు పాత అక్రిడిటేషన్ కార్డులు కలిగిన జర్నలిస్టులకు బస్సు పాసు గడువు మరోసారి పొడిగింపు చేయాలని కోరారు.

ఫ్రీలాన్స్ కేటగిరీ కోటాను ఉమ్మడి జిల్లాలకు విస్తరించాలి

ఐడ పి ఆర్ అక్రిడిటేషన్ వెబ్ సైట్ విండోలో పొందుపరిచిన ఫ్రీలాన్స్ జర్నలిస్టు కోటాను తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల కేంద్రాలకు విస్తరించాలని ఈ సందర్భంగా వారు సమాచార శాఖను డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నివాసం ఉంటూ జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న సూపర్ సీనియర్ జర్నలిస్టులకు (25 సంవత్సరాల పైబడి) ఫ్రీలాన్స్ కేటగిరీలో అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చే విధంగా జీవోను సవరణ చేయాలని కోరారు.

ఉద్యమ కాలం జర్నలిస్టులకు ఉచిత బస్సు పాసు సౌకర్యం కల్పించాలి

2001 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిజంలో కొనసాగి తెలంగాణ స్వతంత్ర ఉద్యమం కోసం పని చేసిన జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు పాసు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు.

బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి : ఎమ్మెల్యే మాధవరం.

మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి



కూకట్ పల్లి, అక్టోబర్ 16 (మీడియా టుడే ప్రతినిధి):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఎల్ చెరువు (రంగధాముని చెరువు) వద్ద బతుకమ్మ వేడుకల కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో మాట్లాడి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ వేడుకల్లో మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. వేడుకలకు వచ్చే ప్రజలకు తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా కల్పించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. బతుకమ్మ వేడుకలు విజయవంతంగా నిర్వహించుకోవాలని, మహిళలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్‌కు అబ్దుల్ కలాం లైఫ్ సేవర్ అవార్డు--2026

20 సార్లు రక్తదానం.. సేవా కార్యక్రమాల్లో ముందంజ

తలసేమియా చిన్నారుల కోసం 21వసారి రక్తదానం చేసిన సేవామూర్తి




మీడియా టుడే, ఏటూరునాగారం:

సమాజ సేవలో నిస్వార్థంగా ముందుకు సాగుతూ, రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు గజ్జెల సుమన్‌కు అరుదైన గౌరవం దక్కింది. భారత మాజీ రాష్ట్రపతి, దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని హనుమకొండలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ సేవర్ అవార్డు--2026 అందుకున్నారు. విద్యాబోధనతో పాటు రక్తదానం, పేదలకు సహాయం, అనాథలు, వృద్ధులకు అండగా నిలవడం వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఆయనకు ఈ పురస్కారం లభించింది.ఘనంగా అవార్డుల ప్రదానోత్సవరాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని గురువారం హనుమకొండలోని రెడ్‌క్రాస్ భవనంలో ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్, యువ నేతాజీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన సమాజ సేవకులు, ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీజే అబ్దుల్ కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆనంద్ దేవనూరి, సహవ్యవస్థాపకుడు జమ్ముల వీరారెడ్డి, గౌరవ సలహాదారుడు సాధు నరసింహారెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డీటీఓ ఆకవరం శ్రీనివాస్ కుమార్, రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, డాక్టర్ జగదీష్ బాబు, సామాజికవేత్తలు పెద్ది వెంకటనారాయణ గౌడ్, పెద్ది ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. వీరి చేతుల మీదుగా గజ్జెల సుమన్ అవార్డును అందుకున్నారు.ఉపాధ్యాయ వృత్తితో పాటు సమాజ సేవఏటూరునాగారం ప్రాంతానికి చెందిన గజ్జెల సుమన్ హనుమకొండలోని రంగంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఒకవైపు విద్యార్థులకు విద్యాబోధన చేస్తూనే, మరోవైపు సమాజ సేవలో చురుకుగా పాల్గొంటున్నారు. ముఖ్యంగా రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి సహాయం అందించేందుకు కృషి చేస్తున్నారు.ఇప్పటివరకు 20 సార్లు రక్తదానం చేసిన ఆయన, అనేకమందికి రక్తదానం ప్రాముఖ్యతను వివరిస్తూ వారిని కూడా ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. రక్తం అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్న రోగులకు అవసరమైన సమయంలో రక్తదాతలను సమన్వయం చేయడంలోనూ తనవంతు పాత్ర పోషిస్తున్నారు.అనాథలు, వృద్ధులకు అండగా..గజ్జెల సుమన్ రక్తదానానికే పరిమితం కాకుండా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపడుతూ నిరుపేదలకు ఆహారం అందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఫుట్‌పాత్‌లపై, రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, వృద్ధులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.అంతేకాకుండా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు దాతల సహకారంతో నిత్యావసర సరుకులు అందించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు, ఆపదలో ఉన్నవారికి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నారు. దాతలను సమన్వయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలవడం ఆయన సేవా కార్యక్రమాల్లో ముఖ్యమైన భాగంగా కొనసాగుతోంది. సేవలకు గుర్తింపుగా పలు పురస్కారాలుసామాజిక బాధ్యతతో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గజ్జెల సుమన్ గతంలో రోటరీ క్లబ్ నేషనల్ బిల్డర్ అవార్డుతో పాటు పలు సంస్థల నుంచి పురస్కారాలు అందుకున్నారు. తాజాగా అబ్దుల్ కలాం లైఫ్ సేవర్ అవార్డు--2026 అందుకోవడం ఆయన సేవలకు మరో గుర్తింపుగా నిలిచింది.తలసేమియా చిన్నారుల కోసం 21వసారి రక్తదానంఅవార్డు అందుకున్న అనంతరం కూడా తన సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో గజ్జెల సుమన్ స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 21వసారి రక్తదానం చేసి తన సేవా ప్రయాణాన్ని కొనసాగించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమనే సందేశాన్ని తన ఆచరణ ద్వారా చాటిచెప్పారు.పలువురి అభినందనలుగజ్జెల సుమన్‌కు అబ్దుల్ కలాం లైఫ్ సేవర్ అవార్డు లభించడంతో రంగంపేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. అనంతలక్ష్మితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, సన్నిహితులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఎరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.విద్యాబోధనను బాధ్యతగా నిర్వర్తిస్తూ, రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడేందుకు కృషి చేస్తూ, నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్న గజ్జెల సుమన్ సేవలు పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.

భరత్ నగర్‌లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారిని దర్శించుకున్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్



కూకట్ పల్లి, అక్టోబర్ 16 (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి: నియోజకవర్గంలోని భరత్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన పలు దుర్గామాత మండపాల నిర్వాహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు జనసేన పార్టీ తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, మండపాల నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో, సంతోషంగా జీవించాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వర్రె నాగరాజు, శ్రీనివాస గోవిందా, దాసరి వెంకట్, పార్టీ కార్యకర్తలు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

మన సంప్రదాయం - మన బతుకమ్మ

బతుకమ్మ సంబరాలు -- ఏడో రోజు వేపకాయల బతుకమ్మ

మన పండుగ...మన సంప్రదాయం...మన తెలంగాణ ఆత్మగౌరవం!





యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 16:రామన్నపేట,ప్రతినిధి

వేపకాయల పేరు మనకు గుర్తు చేసే ప్రకృతి పండుగవేప కాయల బతుకమ్మ అంటే ఏమిటి?వేపకాయల బతుకమ్మ రోజున వేపకాయల ఆకారాన్ని పోలిన చిన్న వంటకాలను తయారుచేసి నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది.ఈ వంటకాలు నిజమైన వేపకాయలు కావు; పేరుకు తగిన ఆకారం కలిగిన సంప్రదాయ ప్రసాదాలు.సాధారణంగా బియ్యప్పిండి వంటి పదార్థాలతో చిన్న చిన్న ముద్దలు లేదా కాయల ఆకారంలో వంటకాలను తయారుచేస్తారు.అయితే పదార్థాలు,తయారీ విధానం,రుచి ప్రాంతీయ సంప్రదాయాలనుబట్టి మారవచ్చు.పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను పూజించి, స్థానిక ఆచారానికి అనుగుణంగా నైవేద్యాన్ని సమర్పించడం ఈ రోజు వేడుకల్లో ముఖ్యమైన భాగం.వేపకాయల పేరు మనకు గుర్తుచేసే ప్రకృతి అనుబంధంవేపచెట్టు భారతీయ జీవన విధానంలో ఎంతో ప్రాచీనమైన స్థానం కలిగి ఉంది. మన పల్లెల్లో వేపచెట్టు ఇంటి ఆవరణలోనో, వీధి చివరనో కనిపించడం సాధారణం. దాని నీడ, పచ్చదనం, పర్యావరణంలో దాని పాత్ర ప్రజలకు సుపరిచితం.వేపకాయల బతుకమ్మ అనే పేరు మనకు ప్రకృతితో ముడిపడిన పల్లె జీవనాన్ని గుర్తుచేస్తుంది. అయితే ఈ పేరు ఏర్పడటానికి సంబంధించిన ఖచ్చితమైన చారిత్రక కారణాన్ని నిర్ధారించడానికి తగిన ఆధారాలు లేవు. అందువల్ల ప్రకృతి ప్రేమను ఈ పండుగ నుంచి మనం పొందగల విలువైన సందేశంగా మన పూర్వీకుల జీవనంలో చెట్లు, పూలు, పండ్లు, పంటలు, నీటి వనరులకు ప్రత్యేకమైన స్థానం ఉండేది. ప్రకృతి సహకారం లేకుండా మనిషి జీవితం కొనసాగలేదనే అవగాహన వారి జీవన విధానంలో కనిపించేది.వేపకాయల బతుకమ్మ కూడా బతుకమ్మ పండుగలోని ఆహార సంప్రదాయాలను, మహిళల సృజనాత్మకతను, కుటుంబ సభ్యుల భాగస్వామ్యాన్ని గుర్తుచేసే సందర్భం.మన పూర్వీకులు మనకు అందించిన ఆచారాలను తెలుసుకోవడం అంటే మన మూలాలను తెలుసుకోవడమే![పకృతి పరిరక్షణ -- నేటి తరానికి అవసరమైన సందేశంబతుకమ్మ పండుగ ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని గుర్తుచేస్తుంది. కాలానుగుణ పూలతో బతుకమ్మను పేర్చడం ద్వారా ప్రకృతి అందాలను ఆస్వాదించే అవకాశం కలుగుతుంది.ఈ సందర్భంలో మనం కొన్ని చి అలవాట్లను పూలను సేకరించేటప్పుడు మొక్కలకు అనవసరమైన హాని కలిగించకూడదు.పండుగలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి.బతుకమ్మ నిమజ్జనం జరిగే చెరువులు, నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచాలి.పిల్లలకు చెట్ల ప్రాముఖ్యతను, పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని వివరించాలి.స్థానిక పూలు, మొక్కల గురించి తెలుసుకునేలా ప్రోత్సహించాలి.పండుగను జరుపుకోవడంతో పాటు ప్రకృతిని కాపాడితేనే మన సంప్రదాయానికి మరింత అర్థం చేకూరుతుంది.వరిగా.. .వేపకాయల బతుకమ్మ మనకు తెలంగాణ పండుగల వైవిధ్యాన్ని గుర్తుచేస్తుంది. పూల బతుకమ్మ మన కళాత్మకతను ప్రతిబింబిస్తుంది. లిసంప్రదాయ నైవేద్యాలు మన ఆహార సంస్కృతిని పరిచయం చేస్తాయి. బతుకమ్మ పాటలు మన జానపద వారసత్వాన్ని సజీవంగా ఉంచుతాయి.మన పూర్వీకుల నుంచి అందిన ఈ సాంస్కృతిక సంపదను ప్రేమతో కాపాడుకుందాం. మన పిల్లలకు మన సంస్కృతిని పరిచయం చేద్దాం. మన తెలంగాణ వైభవాన్ని భావితరాలకు గర్వంగా అందిద్దాం.బతుకమ్మ మన ఆత్మగౌరవం!తెలంగాణ సంస్కృతి మన వారసత్వం! జై బతుకమ్మ! జై భట్రాజు!! జై తెలంగాణ!!!

??మహేందర్ రాజు కాసు

లయన్స్ క్లబ్ సేవా తరుణి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

తొర్రూర్, అక్టోబర్ 16 (మీడియా టుడే)



మండలం లోని మాటేడు గ్రామంలో గ్లోబల్ కాసేస్ ఇంటర్నేషనల్ ఐ విజన్ వారోత్సవలో భాగంగా లయన్స్ క్లబ్ సేవతరుణి ఆధ్వర్యంలో 320 ఎఫ్ గవర్నర్ గారి ఆదేశానుసరం ఉచిత నేత్ర వైద్య శిబిరన్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రిజియన్ చైర్ పర్సన్ నాగావని, క్లబ్ అధ్యక్షులు రేణుకా రెడ్డి పాల్గొని గ్రామశీ లో ఉన్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేపించుకోవాలన్నారు.గ్రామ లో మొత్తం 80మంది కంటి పరీక్షలు చేపించుకోగ అందులో 15 మందికి కంటి ఆపరేషన్ లు అవసరం ఉందని నేత్ర వైద్య సహాయకులు పులుగుజ్జు మహేష్ తెలిపారు.వారిని వరంగల్ లోని లయన్స్ హాస్పిటల్ కి తీసుకెళ్లి ఉచిత ఆపరేషన్ లు చేపిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సునీల్ , పినాకా పానీ,సెక్రటరీ నిత్యాశెట్టి, ట్రెజరర్ ఉమా రెడ్డి, లయన్ శ్రీనివాస్,లయన్ సురేష్, లయన్ వెంకన్న, గ్రామ ప్రజలు వైద్య సిబంది పాల్గొన్నారు

తాడ్వాయి సర్పంచ్ ప్రవళిక అరెస్టును తీవ్రంగా ఖండించిన లక్ష్మణ్ బాబు

ప్రజాప్రతినిధుల గొంతుకను అణచివేయడం సరికాదు

ప్రవళిక విడుదలకు ఉన్నతాధికారులతో మాట్లాడిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు



మీడియా టుడే, ములుగు జిల్లా:

తాడ్వాయి సర్పంచ్ ప్రవళిక అరెస్టును ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యలపై ప్రశ్నించే ప్రజాప్రతినిధుల గొంతుకలను అణచివేయడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. ప్రజల తరఫున మాట్లాడే నాయకుల పట్ల అణచివేత ధోరణి అవలంబించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజాప్రతినిధుల పట్ల అణచివేత ధోరణిని అవలంబిస్తోందని ఆరోపించారు. తాడ్వాయి సర్పంచ్ ప్రవళిక అరెస్టు విషయం తెలిసిన వెంటనే స్పందించి, సంబంధిత ఉన్నతాధికారులతో నేరుగా మాట్లాడినట్లు తెలిపారు. అనంతరం ఆమెను విడుదల చేయించినట్లు పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని లక్ష్మణ్ బాబు అన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, వాటి పరిష్కారం కోసం ప్రశ్నించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.ప్రజాప్రతినిధుల హక్కులు, గౌరవం కాపాడేందుకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. తాడ్వాయి సర్పంచ్ ప్రవళిక అరెస్టుకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి, ఆమెకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాప్రతినిధులు స్వేచ్ఛగా ప్రజా సమస్యలపై స్పందించే వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించాలని లక్ష్మణ్ బాబు కోరారు.

నందిగామలో ఘనంగా గౌడ్ హాస్టల్ నూతన భవనం ప్రారంభం



పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 16 :

పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ్ హాస్టల్ భవనాన్ని శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడంలో గౌడ్ హాస్టల్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో ఉంటూ విద్యాభ్యాసం కొనసాగించేందుకు ఇటువంటి వసతి గృహాలు దోహదపడతాయని తెలిపారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు వసతి పరంగా మరింత ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సామాజిక వర్గం నాయకులు పాల్గొన్నారు.

భరత్ నగర్‌లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారిని దర్శించుకున్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్



కూకట్ పల్లి, అక్టోబర్ 16 (మీడియా టుడే ప్రతినిధి)

కూకట్‌పల్లి: నియోజకవర్గంలోని భరత్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వలు దుర్గామాత మండపాల నిర్వాహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు జనసేన పార్టీ తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, మండపాల నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో, సంతోషంగా జీవించాలని, సమాజంలో ఐకమత్య, సోదరభావం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వర్రే నాగరాజు, శ్రీనివాస గోవిందా, దాసరి వెంకట్, పార్టీ కార్యకర్తలు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

వల్మిడి సీతారామచంద్రస్వామి దేవస్థానానికి రూ.2 లక్షల విలువైన శతగోపం బహుకరణ.

స్వామివారి సేవలో వెండి శఠారి బహుకరించిన వనం ఫణిరాజకుమారి.



జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియాటుడే అక్టోబర్ 16:

పాలకుర్తి మండల పరిధిలోని వల్మిడి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి భక్తులు సుమారు రూ. 2 లక్షల విలువైన శతగోపాలను బహుకరించారు. స్వామివారి సేవలో భాగంగా భక్తులు ఈ పవిత్ర కానుకను ఆలయానికి సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానానికి విలువైన శతగోపాలను అందించిన దాతల సేవను ఆలయ అధికారులు గ్రామ ప్రజలు మరియు భక్తులు అభినందించారు .ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటరెడ్డి,ఆలయ అర్చకులు చక్రవర్తుల కళ్యాణ సుందరాచార్యులు ఆలయ సిబ్బంది మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మద్దతు

ఇతర రాష్ట్రాల్లో రెగ్యులర్ చేస్తున్నప్పుడు తెలంగాణలో ఎందుకు చేయడం లేదు?


- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే.



నిర్మల్ అక్టోబర్ 16 మీడియా టుడే జిల్లా కరస్పాండెంట్

ఎన్‌హెచ్‌ఎం (జాతీయ ఆరోగ్య మిషన్) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి, ఉద్యోగులకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇతర రాష్ట్రాల్లో అమలు.. తెలంగాణలో ఎందుకు నిర్లక్ష్యం? దేశంలోని పలు రాష్ట్రాల్లో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నప్పుడు తెలంగాణలో మాత్రం ఎందుకు రెగ్యులర్ చేయడం లేదని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి ఆరోగ్యశాఖలో సేవలందిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి ఉద్యోగుల సేవలను గుర్తించి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, వారి డిమాండ్ల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో తన గళంగా వినిపిస్తానని, వారి హక్కుల సాధన కోసం తన వంతు పూర్తి మద్దతు అందిస్తానని స్పష్టం చేశారు. నాలుగో రోజుకు చేరిన నిరవధిక సమ్మె ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యోగులు ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ, ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన స్పందన రాకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సమ్మె బాట పట్టాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఎన్నాళ్లు తక్కువ జీతాలతో పనిచేయాలి? ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తక్కువ వేతనాలతోనే ఎంతకాలం పనిచేయాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఉద్యోగుల కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, వారి జీవన అవసరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం మొండివైఖరి వీడి, వారితో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకుని తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె నాలుగో రోజుకు చేరుకున్నా ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడం ఉద్యోగుల్లో ఆందోళనకు కారణమవుతోందని పేర్కొన్నారు. ఉద్యోగుల డిమాండ్లను పరిశీలించి, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కోరారు.ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థ అభివృద్ధిలో కార్పోరేట్ సంస్థల భాగస్వామ్యం పెరగాలి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 16 :

పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాశిరెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 32 లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులతోపాటు పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరిన్ని ప్రభుత్వ విద్య సంస్థలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం మరింత పెరగాలని కోరారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి రౌండ్ టేబుల్ స్వచ్ఛంద సంస్థ మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్, మాజీ కార్పోరేటర్ అంజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, రౌండ్ టేబుల్ ఇండియా సైబరాబాద్ వన్ చైర్మన్ ప్రశాంత్, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, రాజు, సంస్థ ప్రతినిధులు లక్ష్మ జైన్, నిర్మల్ గుప్తా, ఆనంద సాగర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాద బీమా పథకం ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సాయం

గజ్వేల్‌లో నామినీకి చెక్కు అందజేత



గజ్వేల్ అక్టోబర్ 16మీడియా టూ డే

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబానికి రూ. 2 లక్షల ఆర్థిక సాయం అందింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన గొదుగు కృష్ణ ప్రమాదవశాత్తు మరణించగా, ఆయన భార్య గొదుగు నాగమణి నామినీగా ఉండటంతో ఆమెకు రూ. 2 లక్షల చెక్కును అందజేశారు.గొదుగు కృష్ణ గజ్వేల్‌లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో సంవత్సరానికి కేవలం రూ. 20 ప్రీమియంతో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో నమోదు చేసుకున్నారు. ఈ పథకం కింద బీమా పరిహారంగా ఆయన భార్య నాగమణికి రూ. 2 లక్షల చెక్కును అందజేశారు.తెలంగాణ గ్రామీణ బ్యాంకు గజ్వేల్ శాఖ మేనేజర్ కేహెచ్ నాయక్, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ, గిరిపల్లి గ్రామ సర్పంచ్ పోసాని లావణ్య రమేష్, సీఎస్‌పీ ప్రతినిధి కళ్యాణి తదితరుల ఆధ్వర్యంలో చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ సీఎఫ్ఎల్ బృందం సభ్యులు బిక్షపతి, స్వామి, మణిశేఖర్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


పిఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా సీఎంసీ సానిటేషన్ కార్మిక మహిళలకు చిరుకానుకలు పంపిణీ



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 16 :

రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో ఉన్న పీఎన్ ఫౌండేషన్ కార్యాలయంలో పిఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎంసీ అమీన్ పూర్ సర్కిల్ పరిధిలో ఉన్న రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్ శానిటేషన్ సిబ్బందికి తమ వంతు దసరా పండుగ కానుకగా చిరుకానుకలు రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పంపిణీ చెయ్యడం జరిగింది.

కృష్ణమ్మ ఒడిలో నుంచి బయటపడ్డ వేప దారు శివలింగం.



మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 16):

శ్రీశైలం రిజర్వాయర్లో నీటి నిల్వ లో అడుగంటి పోవడంతో సప్త నదుల సంగమేశ్వరం ఆలయం వెలుగులోకి వచ్చింది. ప్రతి ఉగాది సమయానికి బయటపడే సంగమేశ్వరుడి ఆలయం ఈ ఏడాది ఎల్ఈనోఓ ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో ఆరు నెలలు ముందుగానే ఆలయం కృష్ణమ్మ ఒడిలో నుంచి బయటపడింది. దీంతో ఈసారి దసరా పర్వదినం నాడే సంగమేశ్వరంలో వేపదారు శివలింగానికి శాస్త్రోక్తంగా తొలి పూజ ఆలయ అర్చకులుష్ణ నిర్వహించనున్నారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వరుస సెలవులు



రావుల శ్రీనివాస్ మీడియా టుడే

ఖమ్మం అక్టోబర్ 16:

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు ఐదు రోజులు సెలవు ప్రకటించారు శని, ఆదివారాలు వారాంతపు సెలవులు, కాగా సోమవారం దుర్గాష్టమి పండుగ, మంగళవారం మహార్నవమి, బుధవారం విజయదశమి సందర్భంగా సెలవు ప్రకటించినట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపారు. తిరిగి గురువారము నుండి మార్కెట్లో పంట క్రయవిక్రయాలు యధావిధిగా జరుగుతాయని వివరించారు. జిల్లా రైతాంగం గమనించి సహకరించాలని కోరారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎరగర్ల హనుమంతరావు మరియు వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ గార్లు సోదర సోదరీమణులకు, మార్కెట్ వ్యాపార వర్గానికి, దడవాయి, హమాలి సోదరులకు ముందుగా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు...

గూడూరులో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ



మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 16)

మహబూబాబాద్ జిల్లా గూడూరు పట్టణ కేంద్రంలోని నెక్కొండ రోడ్డులో ఉన్న హైస్కూల్ ప్రాంగణంలో గౌడ కులస్తులు ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.విగ్రహావిష్కరణ అనంతరం గౌడ కులస్తులు, ఇతర కులాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి మహేశ్వర గార్డెన్‌కు చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన సభలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర, సమాజానికి ఆయన చేసిన సేవలను పలువురు ఈ కార్యక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర హీరో జైహింద్ గౌడ్, హైకోర్టు న్యాయవాది నల్లమాస కృష్ణ, మాజీ ఎమ్మెల్యే బండి సమ్మయ్య, ప్రముఖ మోటివేటర్ నరసయ్య గౌడ్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ సుభాష్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకటి ముక్తేశ్వర్ గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఉమా మురళి నాయక్, స్థానిక సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్, గౌడ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కప్పల అనిల్ కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షుడు పానుగంటి రామకృష్ణ గౌడ్, పానుగంటి వీరన్న పానుగంటి అజయ్ కుమార్ తో పాటు గౌడ సంఘం పెద్దలు, యువజన సంఘం సభ్యులు, వివిధ గ్రామాల ప్రముఖులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నూతన మండల అధ్యక్షుడు చల్మెల రాజేశ్వర్‌రెడ్డి సన్మానం



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 16

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడు చల్మెల రాజేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పైడిపల్లి రవీందర్‌గౌడ్‌లను శుక్రవారం గర్రెపల్లిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దోకిడి తిరుపతి ఇంటి వద్ద పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. మాజీ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పైడిమల్ల తిరుపతిగౌడ్, గర్రెపల్లి ఉపసర్పంచ్ కొడగాని వీరేశం, ఆరేపల్లి ఉపసర్పంచ్ వెంగళ రవి తదితరులు ఉన్నరు.

హుస్నాబాద్‌లో కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం జీవో జారీ



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 16

హుస్నాబాద్ నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి మరో బీదం పడింది. రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కృషితో హుస్నాబాద్ నియోజకవర్గంలో నూతన కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసి, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ అకాడమీ ఏర్పాటు కానుంది. కబడ్డీ అకాడమీలో హుస్నాబాద్ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లాలో నూతన కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి.అకాడమీలో మొత్తం 40 మంది క్రీడాకారులకు అవకాశం కల్పించనున్నారు.ఇందులో 20 మంది బాలురు, 20 మంది బాలికలు ఉంటారు.బాలురు బాలికలకు వేర్వేరుగా కబడ్డీ కోచ్‌లను నియమించనున్నారు.బాలురు బాలికల కోసం వేర్వేరుగా వార్డెన్లతో పాటు గ్రౌండ్స్‌మెన్, స్వీపర్, సెక్యూరిటీ గార్డు సేవలను కూడా అందుబాటు లోకి తీసుకురానున్నారు.మొత్తం 8 సేవల నియామకానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.ఈ నియామకాలు ఔట్‌సోర్సింగ్ విధానంలో చేపట్టనున్నారు.ఈ అకాడమీ ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువ క్రీడాకారులకు కబడ్డీలో శిక్షణ పొందేందుకు అవకాశాలు మెరుగుపడనున్నాయి. బాలురు, బాలికలకు సమానంగా అవకాశం కల్పించడం ద్వారా క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనుంది. హుస్నాబాద్ ప్రాంతంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ అకాడమీ ఏర్పాటు కీలక అడుగుగా నిలవనుంది.ఇప్పటికీ హుస్నాబాద్ నియోజకవర్గంలోనీ గ్రామాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ గుర్తింపు సాధించారు. కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని పల్లెల్లో మట్టిలో మాణిక్యాలు వెలికి తీసి అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయవచ్చని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టర్ ని బతుకమ్మ వేడుకలకు ఆహ్వానించిన టీఎన్జీవోస్ నాయకత్వం



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఖమ్మం: ప్రభుత్వ అధికారిక బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఈ నెల 17వ తేదీ, శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో, టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీస్ లో నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలకు సతీసమేతంగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ని టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఐడీఓసీలోని కలెక్టర్ ఛాంబర్‌లో టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్ ని కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ , టీఎన్జీవోస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడ్.ఎస్. జైపాల్, జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న , అసోసియేటెడ్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్ ,ఉపాధ్యక్షులు అస్లం ఖాన్ , హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, నగర బాధ్యులు వి.శంకర్,మహిళా కన్వీనర్ జి. మృదుల, రాధిక రెడ్డి, ఎన్. విజయ, ఫాతిమా,హసీనా, జ్యోతి, జి.వి. నరసమాంబ, సమత, లహరి, ప్రభాసిని, రాధ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు లేక ఎండిపోయిన పంటలకు ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

వ్యవసాయానికి సరిపడా నాణ్యమైన కరెంటు అందించాలి...

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్.



తొర్రూరు, అక్టోబర్ 16(మీడియా టుడే)

వ్యవసాయానికి పంటలకు నాణ్యమైన కరెంటు అందకపోవడం వల్ల నీరు అందక ఎండిపోయి నష్టపోయిన రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు మండలంలో తెలంగాణ రైతు సంఘం తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో నాణ్యమైన విద్యుత్ లేక నీరందకా ఎండిపోయిన పంటలను మండలంలో అమ్మాపురం, గుర్తూరు, కంటాపాలెం గ్రామాలలో వరి, మొక్కజొన్న పంటలను రైతు సంఘం బృందం పరిశీలించడం జరిగింది. అనంతరం రైతు సంఘం జిల్లా నాయకులు బొల్లం అశోక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుకు కష్టాలు మొదలయ్యాయని, వ్యవసాయ పంటలకు సరిపోను కరెంటు అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని వారు అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విద్యుత్ కష్టాలు ఏర్పడ్డాయని, విద్యుత్ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చుంటుందని వారు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. అరుకాలం రైతు కష్టపడి, పెట్టుబడి పెట్టి పండించిన పంట నాణ్యమైన కరెంటు అందకపోవడం వల్ల నీరు అందక ఎకరాల కొద్ది పొలాలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పొలాల దగ్గరికి వెళ్లి చూస్తే వచ్చేటువంటి 4 గంటల మాత్రమే కరెంటు వస్తుందని, అది కూడా మధ్యలో మధ్యలో వచ్చి పోతుందని దానివల్ల ఎకరం పొలం కూడా సరిగ్గా పారడం లేదని, అనేక సార్లు కరెంటు డ్రివ్ వల్ల పారిన పొలమే మళ్లీ పారుతుందని వారు అధికారులకు గుర్తుకు చేశారు.కావున 10 గంటల నాణ్యమైన కరెంటును రైతాంగానికి అందించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రామాలలో ఎండిపోయినటువంటి వరి పొలాలు, మొక్కజొన్న పంటలకు ప్రభుత్వ సర్వే నిర్వహించి ఎండిపోయిన వరికి ఎకరానికి 30 వేలు, మొక్కజొన్న పంటకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించారని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిగిలిన పంటలైన కాపాడాలంటే ఇప్పటికైనా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పంటలకు నాణ్యమైన కరెంటు అందించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగాన్ని మొత్తం కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టపల్లి కుమార్, కొత్త వెంకట్ రెడ్డి, జన్నప్పరెడ్డి సోమిరెడ్డి, గుద్దేటి సాయి మల్లు, కంటపాలెం గ్రామ ఉపసర్పంచ్ జితేందర్ రెడ్డి, తళ్ల వెంకటేశ్వర్లు, దేగ కుమారస్వామి, స్టాలిన్ సుధాకర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు కేంద్రంగా పటాన్ చెరు

ప్రతి విద్యార్థి దినచర్యలో క్రీడలు భాగం కావాలి-పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 16 :

పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రాన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థి దైనందిన జీవితంలో క్రీడలు భాగం కావాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల అలవడతాయని పేర్కొన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహిస్తున్న 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాలబాలికల రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలను గురువారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణితో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలకు చెందిన 200 మందికి పైగా క్రీడాకారులు పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. హాజరైన క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. క్రీడాకారులకు అవసరమైన మైదానాలు, వసతులు, ఇతర సౌకర్యాలను కల్పిస్తూ పటాన్ చెరును క్రీడా రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. క్రీడలు, క్రీడాకారులకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయి క్రీడా పోటీలకు సైతం ఆతిథ్యం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల నిర్వహణకు తగిన పోలీసు బందోబస్తు కల్పించడంలో పటాన్చెరు పోలీసులు ఘోరంగా విఫలమయ్యారని ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులు హాజరయ్యే ఇలాంటి ప్రతిష్టాత్మక పోటీలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. క్రీడా కార్యక్రమాల పట్ల పోలీసులు తమ వైఖరిని మార్చుకోవాలని సూచించారు. క్రీడాకారులకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన సమయంలో బందోబస్తు విషయంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర డీజీపీతో పాటు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో పోలీసు శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు హాజరైన క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం ద్వారా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి క్రీడల పట్ల తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేపట్టారు. పటాన్ చెరులో క్రీడా మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేసి, స్థానిక క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల ప్రారంభంతో పటాన్చెరు మైత్రి మైదానం క్రీడా సందడితో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, పృథ్వీరాజ్, అశోక్, వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బాసరలో భక్తజన సందోహం.. భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ ప్రత్యేక నిఘా!

- మూల నక్షత్రం సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులు.. 200 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు.



బాసర అక్టోబర్ 16 మీడియా టుడే

కరస్పాండెంట్ నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం మూల నక్షత్రం సందర్భంగా భక్తజన సందోహంతో కిటకిటలాడింది. మహా అక్షరాభ్యాస కార్యక్రమంలో తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని నిర్మల్ జిల్లా పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 200 మంది పోలీసు సిబ్బందితో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు.భక్తుల రద్దీ నేపథ్యంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ పి. శ్రీనివాస్‌లతో కలిసి ఆలయ పరిసరాలు, భక్తుల రాకపోకలు, క్యూలైన్లు, అక్షరాభ్యాస మండపాలు, గోదావరి ఘాట్లు, ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాల్లో చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు.భక్తుల రద్దీకి అనుగుణంగా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. విధుల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.మూల నక్షత్రం సందర్భంగా గోదావరి ఘాట్ల వద్ద భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో పోలీసు శాఖ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. గోదావరిలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లోకి భక్తులు వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అక్షరాభ్యాస మండపాలు, క్యూలైన్ల వద్ద భక్తులు క్రమపద్ధతిలో ముందుకు సాగేలా చూడాలని, రద్దీ కారణంగా తోపులాటలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, పార్కింగ్ ప్రాంతాల్లో తగిన పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.ఆలయ పునర్నిర్మాణ పనుల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లుబాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఈసారి ఉత్సవాలను బాలాలయంలో నిర్వహిస్తున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని భక్తుల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా, అందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేలా పోలీసు శాఖ అవసరమైన చర్యలు చేపట్టింది. వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.మూల నక్షత్రం సందర్భంగా బాసరకు వచ్చే భక్తులు పోలీసు శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. క్యూలైన్లలో క్రమశిక్షణతో ముందుకు సాగుతూ, పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. గోదావరి ఘాట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా నిర్మల్ జిల్లా పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకొని, తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించుకోవాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి

కొడంగల్ లో అభివృద్ధి కంటే దోపిడీ ఎక్కువగా వుంది

అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి.

లికొడంగల్ లో అభివృద్ధి కంటే దోపిడీ ఎక్కువైంది.

లికొడంగల్ ప్రజలకు ముందు నీవు ఎమ్మెల్యేవు తరువాతే ముఖ్యమంత్రివి.

లిఇండ్లు కోల్పోయే బాధితులకు న్యాయం చేయాలి..

లిమాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి డిమాండ్.

కోస్గి మీడియా టుడే అక్టోబర్ 16:

కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి కంటే దోపిడీ ఎక్కువైందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోస్గిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కోసం టెండర్లు వేయలనుకునే కాంట్రాక్టర్లను స్వయానా ముఖ్యమంత్రి అనుచరులు బెదిరింపులకు గురిచేసి టెండర్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అనుమతులు లేకుండా క్వారీలు కొనసాగుతున్నాయని,క్రషర్ మిషన్లు యతేచ్ఛగా నడుస్తున్న పట్టంచుకోవడం లేదని అన్నారు. మహిళల కోసం ఏర్పడ్డ ప్రభుత్వమని చెప్పుకొనే రేవంత్ రెడ్డి మహిళల కోసం టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటుతో స్థానిక మహిళలకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అల్ట్రా టెక్ సిమెంట్ అని ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని,సిమెంట్ పరిశ్రమ వల్ల కాలుష్యం పెరిగి ప్రజలకు ఇబ్బందులు పడతారని,సిమెంట్ కంపెనీ ని అడ్డుకుని తీరుతామని అన్నారు.రేడియల్ రోడ్డు వల్ల రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులకు లబ్ది చేకూరుతుందని అన్నారు.నిరుపేద రైతుల కు సరైన నష్ట పరిహారం ఇవ్వకుండానే దౌర్జన్యంగా భూసేకరణ చేస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కోస్గి ఇంచార్జ్ వెంకట్ నర్సిములు,తొగపూర్ నరేందర్ రెడ్డి, నాగేష్ సాయిలు,చైతన్య గౌడ్, మాజీ సర్పంచ్ ఆశప్ప, పిఏసిఎస్ డైరెక్టర్ కృష్ణ, బెజ్జు నీలప్ప, మణికంఠ వెంకటేష్,శ్రీశైలం,బెజ్జు నర్సింహ, కరేలి రాజు, రుద్రప్ప, యాదయ్య గౌడ్, గొల్ల నర్సింలు చెన్నప్ప ఇమ్రాన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



జై భవాని యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమార్చన

అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు - సరస్వతి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు


భక్తి పరవశంలో శివారు వెంకటాపూర్ - పోటెత్తిన మహిళా భక్తులు

సరస్వతి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మదేవి .

శరన్నవరాత్రి వేడుకలు కుంకుమార్చనతో హోరెత్తిన దుగమ్మదేవి మండపం

మహిళా భక్తులతో కళకళలాడిన దుగమ్మదేవి మండపం

అంగరంగ వైభవంగాదుర్గమ్మ దేవి నవరాత్రి ఉత్సవాలు



మర్మూక్ అక్టోబర్ 13 - మీడియా టుడే:

సిద్దిపేట జిల్లా మర్మూక్ మండలం శివారు వెంకటాపూర్ గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు జై భవాని యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఆరవ రోజు శుక్రవారం జై భవాని యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.కుంకుమార్చన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ హాజరయ్యారు. కుంకుమార్చనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పరవశంతో పూజలు చేశారు.వేద పండితులు కార్తీక్ శశిధర్ ఆధ్వర్యంలో అమ్మవారి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ఆడబిడ్డలంతా కలిసి ఇలా కుంకుమార్చన చేయడం చాలా సంతోషం. అమ్మవారి ఆశీస్సులతో మన గ్రామం సుభిక్షంగా ఉండాలి. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను పెంచుతాయి. మహిళల భక్తి శ్రద్ధలు గ్రామ అభివృద్ధికి ఎంతో అవసరం. దుర్గమ్మ తల్లి దయతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం శ్రీ సరస్వతీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు జై భవాని యూత్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా పోటీల్లో కాయకింగ్, కెనోయింగ్ క్రీడలను చేర్చాలి

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులకు కాయకింగ్ ఉ కెనోయింగ్ అసోసియేషన్ వినతి



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 16

హైదరాబాద్,డిసెంబర్‌లో జరగనున్న ఖేలో ఇండియా పోటీల్లో రోయింగ్‌తో పాటు 'కాయకింగ్, కెనోయింగ్' క్రీడలను కూడా చేర్చాలని కాయకింగ్ ఉ కెనోయింగ్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రుద్రవరం సునీల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోని బాల దేవి (ఐఎఫ్ఎస్), తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ సలహాదారు జితేందర్ రెడ్డిలను శుక్రవారం అసోసియేషన్ ప్రతినిధులతో ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ... మొదట విడుదల చేసిన పోటీల జాబితాలో కాయకింగ్, కెనోయింగ్ ఉన్నప్పటికీ, ఆ తర్వాత కొందరు అధికారుల ఒత్తిళ్ల కారణంగా ఈ క్రీడలను జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ వాటర్ స్పోర్ట్స్‌ను కావాలనే కొందరు అధికారులు తొక్కిపెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన 5వ ఖేలో ఇండియా పోటీలలో పాల్గొన్న రాష్ట్ర క్రీడాకారులు వెండి, కాంస్య పతకాలతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించారని ఈ సందర్భంగా. ఆయన గుర్తుచేశారు. గిరిజన సంక్షేమ శాఖ (ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్) ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వాటర్ స్పోర్ట్స్ స్కూల్ ఉండగా, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఖేలో ఇండియాలో తమ క్రీడ లేకపోవడం వల్ల తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు.స్పోర్ట్స్ సలహాదారు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వంలో ప్రస్తుతం నిధుల కొరత ఉందని, ఈ క్రీడలను నిర్వహించాలంటే దాదాపు రూ.10 కోట్ల వరకు వ్యయం అవుతుందని తెలిపారు. అంతేకాకుండా 'సీఎం కప్'లో గెలిచిన క్రీడాకారులకు కూడా నజరానాలు ఇవ్వడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు భూపాల్, అనిల్ రాజ్, జానీతో పాటు పలువురు క్రీడాకారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బొమ్మనపల్లిలో విషాదం.

ఎల్టి లైన్ తెగి పంచాయతీ మల్టీ వర్కర్ సౌట బాలయ్య దుర్మరణం.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 16):



అచ్చంపేట మండలం బొమ్మనపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం విషాదకర సంఘటన చోటు చేసుకుంది.గ్రామపంచాయతీలో గత 8సంవత్సరాలుగా మల్టీ పర్పస్ వర్కర్ గా పని చేస్తున్న సౌట బాలయ్య (45) విధి నిర్వహణలో ఉండగా కరెంట్ షాక్ తో శుక్రవారం దుర్మరణం చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మధ్యాహ్నం బాలయ్య మసీదు దగ్గర గ్రామపంచాయతీ పనులు చేసుకుంటున్నాడు. అదే సమయంలో మసీదు పక్కనే ఉన్న విద్యుత్ లైన్ పైన ఉన్న చెట్టు మీద కోతుల గుంపు ఒకదానితో ఒకటి కొట్లాడుకుంటూ గంతులు వేసింది.కోతులు చెట్టు నుండి ఎల్ టీ లైన్ పై పడటంతో వైరు ఒక్కసారిగా తెగినేరుగా బాలయ్య చేతి మీద పడింది.లైవ్ కరెంట్ ఉండటంతో తీవ్ర షాక్ కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మాజీ సర్పంచ్ బోడ్కా నాయక్ పరామర్శ:విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ బోడ్కా నాయక్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ నాయకులు బాలయ్య నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. భార్య, పిల్లలను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బోడ్కా నాయక్ మాట్లాడుతూ బాలయ్య 8 ఏళ్లుగాగ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా, వాటర్ మ్యాన్ గా నిజాయితీగా పని చేశాడని . విధి నిర్వహణలో ఉండగా అన్యాయంగా ప్రాణాలు కోల్పోయాడని. చెట్ల కొమ్మలు లైన్లకు తగులుతున్నాయని ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ శాఖ పట్టించుకోలేదని . ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బోడ్కా నాయక్, (టీఆర్ఎస్) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 1. విధి నిర్వహణలో మృతి చెందిన గ్రామపంచాయతీ మల్టీ వర్కర్ సౌట బాలయ్య కుటుంబానికి రూ. 15 లక్షల ఎక్స్ గ్రేషియాతక్షణమే ప్రకటించాలి. 2. మృతుని భార్యకు గ్రామపంచాయతీలో కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇవ్వాలి. 3. పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. 4. బొమ్మనపల్లి గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న లైన్లు, చెట్ల కొమ్మలను వెంటనే తొలగించి, కోతుల బెడద నివారించాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై అచ్చంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబానికి అప్పగించారు. మృతుని అంత్యక్రియలు గ్రామంలోనే నిర్వహించనున్నారు.ఈ పరామర్శలో మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాచారంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

మహంకాళి ఆలయం, వీఎస్టీ కాలనీలో శరన్నవరాత్రి వేడుకలు



మీడియా టుడే, నాచారం, అక్టోబర్ 16:

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి నాచారం మహంకాళి దేవాలయం, వీఎస్టీ కాలనీలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహంకాళి ఆలయంలో సరస్వతీ దేవి అలంకరణలో ఉన్న ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని రోజుకో రూపంలో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణలో దసరా పండుగను ఘనంగా జరుపుకుంటారని, ఉప్పల్ నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నూతలకంటి రాజు, మహేష్ యాదవ్, ఆలయ చైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి, ఈఓ వెంకన్న, రఘుపతి రెడ్డి, హెచ్.ఆర్. మోహన్, బండారం శ్రీకాంత్ గౌడ్, ప్రకాష్ రెడ్డి, అశ్వర్థామ రెడ్డి, సునీల్ రెడ్డి, గడ్డ క్రాంతి కిషోర్, రఘు, నిఖిల్ సాయి, రాజశేఖర్, బలరాజ్, సుజాత, భారతి, జాఫర్, సాయి చరణ్, రేవంత్, మజ్జిగ జోషిత్ యాదవ్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 16:రామన్నపేట,ప్రతినిధి

పార్వతి సదాశివ స్వామి దేవాలయం ప్రాంగణంలో శివాలయం యూత్ ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతున్నవి అందులో భాగంగా శుక్రవారం రోజు మూల నక్షత్రం అమ్మ వారి పుట్టినరోజు సరస్వతి దేవి సందర్భంగా మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించబడినది, కావున కుంకుమార్చన కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో శశిధరస్వామి,బట్టే సంతోషకుమార్ కమిటీసభ్యులు,భవానీ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ గ్రాడ్యుయేట్స్ విభాగం ఏర్పాటు

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ

ఈ నెల 25న బర్కత్‌పురాలో ప్రత్యేక సమావేశం

గ్లోబల్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వెల్లడి



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 16

హైదరాబాద్,గ్లోబల్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'తెలంగాణ బ్రాహ్మణ గ్రాడ్యుయేట్స్ విభాగం'ను ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాష్ట్రంలోని బ్రాహ్మణ పట్టభద్రులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి విద్య, ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడంతో పాటు సామాజిక సంక్షేమం, నాయకత్వ నైపుణ్యాలు, ప్రజాస్వామ్య ప్రక్రియలపై అవగాహన కల్పించడమే ఈ విభాగం ప్రధాన లక్ష్యమని కన్వీనర్ గిరి ప్రసాద్ శర్మ, కో-కన్వీనర్ విజయ్ కుమార్, కార్యదర్శి వేదాంతి పాండే వెల్లడించారు.ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షహైదరాబాద్ -- రంగారెడ్డి --మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి రాజకీయ వర్గాల్లో జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీ నాయకుడు ఎన్. రాంచందర్ రావు అభ్యర్థిత్వంపై ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, అధికారిక ప్రకటన వెలువడిన అనంతరం ఎన్నికల పరిస్థితులను సమీక్షిస్తామని పేర్కొన్నారు.పట్టభద్రుల నియోజకవర్గాల్లో అర్హులైన ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో పేర్ల పరిశీలన, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడం, విద్యావంతుల సమస్యలపై అభ్యర్థుల వైఖరిని పరిశీలించడం వంటి అంశాలపై పట్టభద్రులతో సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు.ఈ నెల 25న ప్రత్యేక సమావేశంనూతన విభాగం విస్తరణ, ఉచిత సభ్యత్వ నమోదు, విద్యా--ఉపాధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు అక్టోబర్ 25న హైదరాబాద్‌లోని బర్కత్‌పురాలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలోని అర్హులైన బ్రాహ్మణ పట్టభద్రులు ఉచిత సభ్యత్వం పొందుతూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశ సమయం, పూర్తి వేదిక వివరాలను నమోదు చేసుకున్న సభ్యులకు త్వరలోనే తెలియజేస్తామన్నారు.ఉచిత ఆన్‌లైన్ సభ్యత్వ నమోదుకు సంస్థ అధికారిక వెబ్ సైట్ ను చూడవచ్చని, ఇతర వివరాలకు సంప్రదించాల్సిన వాట్సాప్ నంబరు: 9701609689.

నాగర్ కర్నూలు జిల్లాలో ధాన్యం మాయం 14 మందిపై కేసులు.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 16):

నాగర్ కర్నూలు జిల్లాలోని మంతటి సమీపంలో గల మహాలక్ష్మి పారా బాయిల్డ్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో 3,774,328 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం కొంతమంది అధికారులు గుర్తించారు. జిల్లా సివిల్ సప్లై అధికారుల తనిఖీల్లో 94,370 బస్తాల ధాన్యం లెక్కల్లో తేడా ఉన్నట్లు వెల్లడి అయింది. జిల్లా మేనేజర్ దండు రాజేందర్ ఫిర్యాదు మేరకు మిల్లు నిర్వాహకులు సహా 14 మంది పై పోలీసులు కేసు నమోదు చేశారు. ధాన్యం కొరతకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

గోలేగావ్‌లో వర్షావాస్ ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- రాంటెక్ విక్రమ్ శీల బుద్ధ విహార్ లో గోడపత్రికలు విడుదల చేసిన బంతే బోధి దమ్మో

- బౌద్ధులంతా పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు.



ముధోల్ అక్టోబర్ 16 మీడియా టుడే జిల్లా కరెస్పాండెంట్

మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా లోహా తాలూకా గోలేగావ్‌లో ఈ నెల 26న పౌర్ణమి సందర్భంగా నిర్వహించనున్న వర్షావాస్ ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బంతే బోధి దమ్మో పిలుపునిచ్చారు. గోలేగావ్‌లో బంతే బోధి దమ్మో ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలోని విక్రమశీల బుద్ధ విహార్‌లో బంతే బోధి దమ్మో విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతానికి చెందిన పూజ్య బంతే మహావీర్ తేరో ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు బోధి దమ్మో తెలిపారు. వర్షావాస్ ముగింపు కార్యక్రమంలో బౌద్ధ ధర్మానికి సంబంధించిన సందేశాలు, ధమ్మ ప్రచారానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.రాంటెక్ గ్రామంతో పాటు ముధోల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన బౌద్ధ ప్రజలు, బౌద్ధ ధర్మ అనుచరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బంతే బోధి దమ్మో కోరారు. బౌద్ధ ధర్మం, బుద్ధుని బోధనలు, ధమ్మ మార్గం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.గోలేగావ్‌లో నిర్వహించనున్న వర్షావాస్ ముగింపు కార్యక్రమానికి బౌద్ధులంతా హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాంటెక్ గ్రామానికి చెందిన బౌద్ధ ప్రజలు పాల్గొన్నారు..

మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, చెన్నారావుపేట, అక్టోబర్ 16

మండలంలోని పాత మగ్దుపురం గ్రామానికి చెందిన కల్వచర్ల సురేందర్ కుమార్తె అమృత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు.ఘటనపై విచారం వ్యక్తం చేసిన మిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.తమ వంతు సహాయంగా రూ.13 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో చింతకాయల లక్ష్మీనారాయణ, లక్క స్వామి, మండల మల్లయ్య, నాంపల్లి సంపత్, ఒంటరి రాములు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యుడిగా ఎం వెంకటయ్య ప్రమాణస్వీకారం

దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా 1995 నుంచి రాజకీయ ప్రస్థానం.



మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 16):

అచ్చంపేట మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యుడిగా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం వీరం రాజు పల్లి గ్రామానికి చెందిన ఎం వెంకటయ్య ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో చైర్మన్ గోపాల్ రెడ్డి తోపాటు ప్రమాణ స్వీకారం చేశారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అభిమానిగా మొదలైన రాజకీయ ప్రస్థానం 1995 వార్డ్ సభ్యుడిగా, 2001లో గ్రామ కమిటీ గ్రామ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా, 2003లో రాహుల్ గాంధీ ఆమ్ ఆద్మీ సిపాయిగా, 2004లో ఇందిరమ్మ కమిటీ సభ్యునిగా. బల్మూరు మండల్ ప్రధాన కార్యదర్శిగా, 2009లో మొదటిసారి అచ్చంపేట వ్యవసాయ కమిటీ డైరెక్టర్గా, 2014లో బల్మూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా, 12 సంవత్సరాల తర్వాత నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా, మళ్లీ నేడు డాక్టర్ వంశీకృష్ణ గారి ఆశీస్సులతో రెండవసారి అచ్చంపేట వ్యవసాయ శాఖ మార్కెట్ డైరెక్టర్ గా రెండవసారి మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా వెంకటయ్య మీడియాతో మాట్లాడుతూ నాకు మొదట రాజకీయ గురువు శ్రీపతిరావు, సుధాకర్ గౌడ్,విష్ణుమూర్తి, తదితరులు పెద్దలని, అప్పట్లో మరియు నల్లమల ముద్దుబిడ్డ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నా పని విత్తనం గమనించి నాకు ఎప్పుడు ఖాళీగా ఉండకుండా ఇన్ని పదవులు ఇచ్చి నన్ను గుర్తింపుగా తెచ్చిండంటే మరియు అది డాక్టరు ఎమ్మెల్యే వంశీకృష్ణ సార్ కి నా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక జాతీయ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో పదవులు రావడం అంటే సర్వ సామాన్యం కాదు, అయినా నాకు పదవులు ఇచ్చి గుర్తింపు తెచ్చిండు ఎమ్మెల్యే సార్ కి రుణపడి ఉంటానని, నేను మొదటినుండి రాజశేఖర్ రెడ్డి అభిమానిని అన్నారు. నా దివ్య వాహనంపై కొన్ని సంవత్సరాల పాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి ఫోటో పెట్టుకుంటూ తిరిగేవాడినని మండలంలో చాలామంది నన్ను వైయస్సార్ వెంకటయ్య అని అంటారని గర్వంగా చెప్పుకున్నారు. ఎంతోమంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు టిడిపి వారు, టిఆర్ఎస్ వారు, పార్టీకి లో రావాలని పార్టీలో పదవులు ఇస్తామని ఆర్థికంగా సహాయపడతామని కోరిన తాను పోలేదని తెలిపారు.

మల్లాపూర్ సర్వే నంబర్ 84/1ను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

- నివాసితుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి



మీడియా టుడే, మల్లాపూర్, అక్టోబర్ 26:

మల్లాపూర్ గ్రామ అబాదీ పరిధిలోని సర్వే నంబర్ 84/1లో ఉన్న నివాస స్థలాలను నిషేధిత జాబితా నుంచి తొలగించి, స్థానికుల సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ మండల తహసీల్దార్ ఫూల్ సింగ్‌ను కోరారు.ఈ సర్వే నంబర్‌లో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజలు ఆస్తుల రిజిస్ట్రేషన్లు, ఇంటి నిర్మాణ అనుమతులు, ఆస్తుల బదిలీ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వివరించారు. ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుని నిషేధిత జాబితా అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై తహసీల్దార్ ఫూల్ సింగ్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కమిటీ సభ్యుడు ఫైళ్ల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

సరస్వతి దేవి పూజలో చిన్నారుల సందడి

చదువుల తల్లిగా దర్శనమిచ్చిన పాములపర్తి శరావళి మాత

-పూజలో పాల్గొన్న చిన్నారులు



మర్కుక్ అక్టోబర్ 16 మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో కొలువైన శరావళి మాత నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో,అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.శుక్రవారం ఆరవ రోజు ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారిని చదువుల తల్లి సరస్వతి దేవి అవతారంలో అద్భుతంగా అలంకరించారు.స్వచ్ఛమైన తెల్లని చీర,పుస్తకం,జపమాలతో అమ్మవారు భక్తులకు జ్ఞాన ప్రదాయినిగా దర్శనమిచ్చారు.ఆలయ ప్రాంగణం మొత్తం పూలతో,విద్యుత్ కాంతులతో శోభాయమానంగా ముస్తాబైంది.చిన్నారులతో అక్షరార్చన:వేద పండితులు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రత్యేకంగా సరస్వతి పూజ నిర్వహించారు.పట్టు బట్టలు ధరించిన 50 మందికి పైగా చిన్నారులు అమ్మవారి ముందు కూర్చుని ఓం సరస్వత్యై నమః అంటూ వేద మంత్రాలు పఠించారు.తమకు మంచి చదువు,జ్ఞానం ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు.చిన్నారుల పూజను చూసేందుకు తల్లిదండ్రులు,భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.నవరాత్రి సందర్భంగా శరావళి మాత ఉత్సవ సేవా సమితి అమ్మవారి టోకెన్ చీర కేవలం రూ.101 టోకెన్ తీసుకున్న భక్తులకు లక్కీ డ్రా ద్వారా అమ్మవారి చీరను ప్రసాదంగా అందజేస్తామని సమితి సభ్యులు ప్రకటించారు.భక్తులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని,అమ్మవారి కృపా కటాక్షం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో శరావళి మాత ఉత్సవ సేవా సమితిసభ్యులు,గ్రామస్తులు,మహిళలు,యువకులు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కూకట్‌పల్లి లులు మాల్‌లో కిట్‌క్యాట్ చాక్లెట్‌లో పురుగులు!

పిల్లల కోసం కొనుగోలు చేసిన చాక్లెట్‌లో కదులుతున్న పురుగులు..

ఆందోళనలో కుటుంబం





కూకట్ పల్లి, అక్టోబర్ 16 (మీడియా టుడే ప్రతినిధి):

హైదరాబాద్ నగరంలోని ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో ఒకటైన కూకట్‌పల్లి లులు మాల్‌లో కొనుగోలు చేసిన కిట్‌క్యాట్ చాక్లెట్‌లో పురుగులు కనిపించిన ఘటన కలకలం రేపింది. పండగ సందర్భంగా షాపింగ్‌కు వచ్చిన ఓ కస్టమర్ పిల్లల కోసం చాక్లెట్లు కొనుగోలు చేయగా, ఇంటికి వెళ్లి ప్యాకెట్ తెరిచి చూసేసరికి అందులో పురుగులు కదులుతూ కనిపించాయని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.పిల్లలు తినేందుకు కొనుగోలు చేసిన చాక్లెట్‌లో పురుగులు కనిపించడంతో కస్టమర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పెద్ద షాపింగ్ మాల్‌లో విక్రయించే ఆహార ఉత్పత్తుల నాణ్యత, నిల్వ పరిస్థితులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై సంబంధిత కంపెనీకి ఫిర్యాదు చేసినట్లు కస్టమర్ వెల్లడించారు.వినియోగదారుల ఆరోగ్యానికి సంబంధించిన అంశం కావడంతో ఆహార భద్రతాధికారులు స్పందించి, సంబంధిత ఉత్పత్తి నాణ్యత, నిల్వ పరిస్థితులపై విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పండగ వేళ చాక్లెట్లు, స్వీట్లు కొనుగోలు చేసే సమయంలో ప్యాకెట్ సీల్, గడువు తేదీ, తయారీ వివరాలు, నిల్వ పరిస్థితులను పరిశీలించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఘటనపై లులు మాల్ యాజమాన్యం, సంబంధిత కంపెనీ అధికారికంగా స్పందించాల్సి ఉంది.

చేబర్తి దుర్గామాత ను దర్శించుకున్న బూరుగుపల్లి ప్రతాప్ రెడ్డి

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్జేల్

నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి



మర్కుక్, అక్టోబర్ 16(మీడియా టూ డే) మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలోని శ్రీ దుర్గామాత అమ్మవారి ని గజ్జేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బూరుగుపల్లి ప్రతాప్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.చేబర్తి గ్రామంలోని దుర్గామాత మండపంలో అమ్మవారిని దర్శించుకున్న సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పండు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ మంద బల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రామదాస్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్, వార్డు సభ్యులు బొమ్మని శ్యాంసుందర్, లింగని కనకయ్య, కుంటకొమ్ము యాదగిరి, గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్, మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, బబ్బూరి జగదీష్ గౌడ్, బబ్బూరి వేణు గౌడ్, తోట ఆంజనేయులు, దుర్గామాత సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్

ఎల్ నినో పై కలెక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశం



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 16

ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయం, ఉద్యానవన, తాగునీటి సరఫరా, విద్యుత్తు, నీటి పారుదల తదితర అంశాలపై ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ మేడ్చల్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ లు మను చౌదరి, దీపక్ తివారీ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, టీజీపీసీడిఎల్ చైర్మన్ జితేష్ పాటిల్ లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. తాగునీటి కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేస్తూ రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, వర్షపాతం పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని నీటి వనరులతో కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వేసవిలో పశువులకు పశుగ్రాసం, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.విద్యుత్ వినియోగంలో పొదుపు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో ఎలాంటి పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.భూగర్భ జలాలు తగ్గుముఖం పడడంతో నీటి సంరక్షణకు చేపట్టాల్సిన పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు తెలిపారు. జిల్లాలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు సమాచారాన్నిఅందించాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజల్ అహ్మద్, ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, డీఆర్ఓ మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాండవుల జీవితం నేటి తరానికి ఆదర్శం

గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ



గరిడేపల్లి: అక్టోబర్ 16: మీడియా టుడే:

పాండవుల జీవితం, వారు ఎదుర్కొన్న కష్టాలు, వాటిని అధిగమించిన తీరు నేటి తరానికి ఆదర్శప్రాయమని గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ అన్నారు.గరిడేపల్లి మండల కేంద్రంలో ముదిరాజుల కులదైవమైన పాండవుల ఆలయాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటమ్మ మాట్లాడుతూ.. మహాభారతంలో పాండవులు అనుసరించిన జీవన విధానం, ధర్మం పట్ల వారు చూపిన నిబద్ధత, జీవితంలో ఎదురైన కష్టసుఖాలను అధిగమించిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాండవుల ఆదర్శాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపుర అంజన్ రెడ్డి, పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, బండ నర్సిరెడ్డి, కర్నె అరుణలక్ష్మీనారాయణ, ముదిరాజ్ కులస్తులు చామకూరి నాగేశ్వరరావు, చామకూరి దశరథ, ప్రధాని సైదులు, జిట్టబోయిన పకీరయ్య, మత్స్యకార్మిక సహకార సంఘం డైరెక్టర్లు, పలువురు ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలోకి గాయత్రి నగర్ డివిజన్ నాయకుల చేరిక



కూకట్‌పల్లి, అక్టోబర్ 16, (మీడియా టుడే ప్రతినిధి) జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితులై కూకట్‌పల్లి నియోజకవర్గం గాయత్రి నగర్ డివిజన్‌కు చెందిన తుంగం శ్రీనివాసరావు, పొట్నూరు శ్రీనివాసరావు జనసేన పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ, పార్టీలో నూతనంగా చేరిన నాయకులు కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. జనసేన సైనికులుగా ప్రజా సేవలో అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జాయినింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల సమస్యలపై జిల్లా అధికారులకు వినతిపత్రం

ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కలసికట్టుగా కాపాడుకుందాం



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 16

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో పాఠశాల సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖలకు సమస్యలను వివరించడం జరిగింది. ప్రైమరీ స్కూల్ మరియు జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాల పరిధిలోని కాంపౌండును తన వ్యక్తిగత అవసరం కోసం మరియు అనుచరుల బాట కోసం స్కూల్ కాంపౌండ్ ను ధ్వంసం చేసి ఉన్న బేకు చెట్లను మరియు వివిధ రకాల చెట్లను నరికి వేయడం జరిగింది.సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మి గారు వారి భర్త పవన్ కుమార్ రెడ్డి.విద్యా కమిటీ మరియు తల్లిదండ్రుల కమిటీ మరియు పూర్వ విద్యార్థుల కమిటీ లతో ఎలాంటి చర్చలు జరపకుండా పై అధికారుల అనుమతి లేకుండా ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ దాదాపు 20 గుంటలు ఆక్రమించడం జరిగింది.నేడు సర్కారు బడిలో పేద పిల్లలు సామాజికంగా వెనుకబడిన ఎస్సీ.ఎస్టి.బిసి.మైనార్టీ.పిల్లలు మాత్రమే చదవడం జరుగుతుంది.ఆ వర్గాలకు చదువు.చదువుతోపాటు ఆటలు ఆడుకోవడానికి ఆట స్థలం లేకుండా పోయే ప్రమాదం ఉంది.పై ఆ వర్గాలకు దూరమయ్యే ప్రమాదకరం ఉంది.కావున దయచేసి అన్యక్రాంతము అవుతున్న ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడగలరు.తర్నికల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మేంద్రరావును.సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి.విలేజ్ సెక్రటరీ శ్రీనివాసులు.వారిపై చట్టరీత్య చర్య తీసుకొని మా ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడగలరని తర్నికల్ గ్రామస్తులు పూర్వ విద్యార్థులు జిల్లా అధికారులను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

చిలుకానగర్‌లో సీనియర్ సిటిజన్ భవనానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి

- స్థల కేటాయింపుపై ఎంఆర్ఓ పుల్ సింగ్ చౌహాన్‌తో భేటీ

- వృద్ధుల సౌకర్యార్థం భవన ఏర్పాటుకు ప్రతిపాదన



మీడియా టుడే, చిలుకానగర్, అక్టోబర్ 16:

చిలుకానగర్ డివిజన్‌లో సీనియర్ సిటిజన్ల సౌకర్యార్థం భవనం ఏర్పాటు చేసేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి చేస్తున్నారు. ఈ మేరకు చిలుకానగర్ గ్రేవీ యార్డులో భవన నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు అంశంపై ఉప్పల్ మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) పుల్ సింగ్ చౌహాన్‌ను ఎమ్మెల్యే కలిశారు.సీనియర్ సిటిజన్లు ఒకచోట చేరి సమావేశాలు నిర్వహించుకోవడానికి, తమ సమస్యలను చర్చించుకోవడానికి, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని భవనం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) చిలుకానగర్ డివిజన్ యూనిట్ ప్రతినిధులు, అధ్యక్షుడు బొమ్మగోని దాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోడ విద్యాసాగర్, కోశాధికారి షామీర్‌పేట చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట ఉపాధ్యాయులకు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కార్యవర్గంలో చోటు

సిహెచ్ రాజన్ బాబు ఎస్.ఎ.రహీం





యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 16:రామన్నపేట ప్రతినిధి

శుక్రవారం రోజున నల్లగొండ పట్టణంలో జరిగిన జి ఎం ఫంక్షన్ హాల్ లో పీఆర్టీయూ టీఎస్ 6వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రామన్నపేట మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులకు చోటు లభించింది. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా సిహెచ్. రాజన్ బాబు రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎస్.ఎ.రహీం ఏకగ్రీవంగా ఎన్నికైనారు వీరికి మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు జి.సురేష్,కె.లింగా చారి తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ భీమిడి ఉపేందర్ జీ మరియు జిల్లా,మండల కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని ఎన్నికైన సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

దసరాలోగా ఉద్యమకారుల యాప్ రావాలి

డిసెంబర్ 9 నాటికి సంక్షేమ ఫలాలు అందించాలి

టియు జెఎసి రాష్ట్ర కమిటీ సమావేశంలో చైర్మన్ సుల్తాన్ యాదగిరి డిమాండ్




మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 16

సికింద్రాబాద్,తెలంగాణ ఉద్యమకారులకు సంబంధించిన ప్రత్యేక యాప్‌ను రాబోయే దసరా పండుగ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే డిసెంబర్ 9వ తేదీ నాటికి ఉద్యమకారులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టియు జెఎసి) రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంసికింద్రాబాద్ లోని టియు జెఎసి కేంద్ర కార్యాలయంలో నాగుల్ మీరా అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ.. ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ. 25 వేల గౌరవ వేతనం, రూ. 1 కోటి రుణ సదుపాయంపై 50% సబ్సిడీ అందించాలని కోరారు. వీటితో పాటు ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు, 100 ఎకరాల విస్తీర్ణంలో 'అమరుల స్మృతి వనం' నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే కాక్రోచ్ ల ఉద్యమానికి, రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతు తెలుపుతూ.. 'సర్' విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కోరారు. కోట్లాది రూపాయల ఖర్చుతో 13 కోట్ల ఓట్లను తొలగించిన వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టియు జెఎసి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తమ్మల శోభారాణి ఉద్యమ నేత అన్వర్ పటేల్, టియు జెఎసి నేతలు మాధవి, గాజుల యాదగిరి, మోత్కూర్ మల్లేష్, జి. యాదగిరి, కర్నె లక్ష్మక్క, ప్రమదాదేవి, కోడిపాక సత్య, చిలుక శారద, లాలాదేవ, ఏనుగుల స్వప్న, పద్మ,, కె శ్యామల, దోమ చంద్రకళ, గడ్డం నర్సింగ్, అమర్, జాంబవ్, వెంకట్ లక్ష్మి, వి. అరుణ, బి లక్ష్మి, శ్రీశైలం, నరసింహులు, పబ్బు లక్ష్మయ్య, సత్తయ్య చారి, సాంబశివరావు, గిరి, శంకర్, లావణ్య, బుచ్చయ్య, రాజా రమేష్, దత్తాత్రి, అంకం సతీష్, భూక్య వెంకట్, సంపత్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- ఓటరు నమోదు, ఎన్నికల వ్యూహాలపై చర్చ

- అభ్యర్థి విజయానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపు



మీడియా టుడే, రామంతాపూర్, అక్టోబర్ 16:

రంగారెడ్డి--మహబూబ్‌నగర్--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం రామంతాపూర్‌లోని పూనం భవన్‌లో మాజీ కార్పొరేటర్లు గంధం జోష్న, నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పట్టభద్రుల ఓటరు నమోదు, ఓటర్ల సమన్వయం, ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేసి అభ్యర్థి విజయానికి పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలెంల గ్రామ స్టేజి వద్ద రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పి నరసింహ ఐపిఎస్

- మార్నింగ్ వాక్ సురక్షిత ప్రాంతాల్లో చేయాలి.

- జాతీయ రహదారులపై, ఆర్ అండ్ బి రహదారులపై మార్నింగ్ వాక్ ప్రమాదం.

... సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్.



సూర్యాపేట అక్టోబర్ 16 (మీడియా టుడే-:)

ఈరోజు తెల్లవారు జామున సూర్యాపేట రూరల్ పరిది జనగామ హైవే పై బాలెంల గ్రామ స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు పరిశీలించారు. రోడ్డు ప్రమాదం జరగడానికి గల కారణాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులతో మాట్లాడినారు. గ్రామానికి చెందిన నాగరాజు, సైదులు, జానయ్య అనే ముగ్గురు వ్యక్తులు తెల్లవారు జామున రోడ్డు పై వాకింగ్ చేస్తుండగా వెనుక నుండి డీసీఎం వాహనం తలిగినది. ఈ ఘటనలో నాగరాజు, సైదులు అక్కడే మృతిచెందారు. జానయ్య ను మెరుగైన చికిచ్చ కోసం హైదరాబాద్ తరలించారు. సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నందు చేశారు, డీసీఎం డ్రైవర్ నిద్రమత్తులో ఉన్నాడా అనేది పోలీసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని, డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన స్థలాన్ని డిఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్, స్థానిక ఎస్ఐ అనిల్ రెడ్డి తో కలిసి ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. మన ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉదయం వేళల్లో మార్నింగ్ వాక్ చేసే వారు జాతీయ రహదారులు, ఆర్అండ్బీ రహదారులు, రద్దీగా ఉండే ప్రధాన రహదారులపై నడవకూడదని సూచించారు. మైదానాలు, పార్కులు, అందుబాటులో ఉన్న వెంచర్స్ లాంటి సురక్షితమైన ప్రదేశాల్లోనే నడక సాగించాలని అన్నారు. రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా వాహనాల రాకపోకలను గమనించి జాగ్రత్తగా దాటాలని తెలిపారు. రహదారుల పక్కన ఉన్న గ్రామాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. శీతాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో తెల్లవారుజామున పొగమంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రమాద సూచిక బోర్డులు, బ్లాక్ స్పాట్లు, తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు:

– ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.– అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం మానుకోవాలి.– డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించకూడదు.– పొగమంచు, తక్కువ వెలుతురు ఉన్నప్పుడు వేగాన్ని తగ్గించి, తగినంత దూరం పాటించాలి.– అలసటగా ఉన్నప్పుడు లేదా నిద్రమత్తులో ఉన్నప్పుడు వాహనాలు నడపకూడదు.– వాహన సామర్థ్యానికి మించి లోడుతో ప్రయాణించకూడదు.– ఇతర వాహనదారుల తప్పిదాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలి.సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో "ూ==xఎజు ూూ×ఎజు" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ తెలిపారు. రోడ్డు నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. తొందరపాటు కంటే ప్రాణం ముఖ్యమని, కుటుంబ సభ్యులు మన కోసం ఎదురుచూస్తుంటారని గుర్తుంచుకుని సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ - పోస్టర్ల ఆవిష్కరణ




రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్16 :

భారత ప్రభుత్వం,ఆర్థిక సేవల విభాగం డీ ఎఫ్ ఎస్ , ఆదేశాల మేరకు ఈ నెల 21.నుండి 31. వరకు జిల్లాలోని గ్రామపంచాయతీలు, అన్ని మున్సిపాల్టీల పరిధిలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ మోసాల నుంచి రక్షణపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం (ణఖీూ) ఆదేశాల మేరకు లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజీవ్ కుమార్ తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (ూవీజీజీడీ), పి ఎం జె జె బి వై ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (ూమీడీ), అటల్ పెన్షన్ యోజన (ూస్ఖ),అత్యంత వెనుకబడిన గిరిజన కుటుంబాల (ూఐ+) ల పై జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు అలాగే మున్సిపాలిటీలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, నూతన బ్యాంక్ ఖాతాలు తెరవడంపై షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పీ ఎం జే డీ వై, ఇతర సేవింగ్ ఖాతాలకు రీ కే వై సీ చేయించడం, పెండింగ్ లో ఉన్న చోట సీ కే వై సీ చేయించడం, సేవింగ్ ఖాతాలు, లాకర్ల వంటి వాటిలో నామిని తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆర్థిక పథకాలు, డిజిటల్ మోసాల నుంచి ప్రజలు అవగాహన కల్పించాలని సూచించారు.

డిండి ప్రాజెక్టు రద్దు చేయాలి

రేపు కల్వకుర్తిలో రైతాంగ మహాధర్నా

పాలమూరు రైతులకు న్యాయం చేయాలి.. జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్ పిలుపు



మీడియా టుడేకల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధిఅక్టోబర్ 16

ండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేసి పాలమూరు రైతాంగానికి న్యాయం చేయాలని కల్వకుర్తి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చైర్మన్ సదానందం గౌడ్ డిమాండ్ చేశారు. ఈ నెల 17న శనివారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించనున్న రైతాంగ మహాధర్నాకు రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కల్వకుర్తిలోని జేఏసీ ధర్నా శిబిరం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.పాలమూరు రైతాంగానికి అన్యాయం జరుగుతోందిఉమ్మడి పాలమూరు జిల్లాను ఎడారిగా మార్చే ప్రయత్నాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని సదానందం గౌడ్ అన్నారు. నల్లగొండ జిల్లాకు వివిధ ప్రాజెక్టుల ద్వారా నీరు అందుతున్నప్పటికీ, పాలమూరు జిల్లా రైతాంగానికి సాగునీటి విషయంలో అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. డిండి ఎత్తిపోతల పథకం కారణంగా ఉమ్మడి పాలమూరు జిల్లా రైతుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని, కొన్ని గ్రామాలు ముంపునకు గురయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.మహాధర్నాకు రైతులు తరలిరావాలిశైలం, నాగార్జునసాగర్, ఎస్ఎల్బీసీ, డిండి, మూసీ, బస్వాపూర్ ప్రాజెక్టుల ద్వారా నల్లగొండ జిల్లాకు నీరు అందుతోందని సదానందం గౌడ్ తెలిపారు. అయితే పాలమూరు జిల్లా రైతాంగానికి తగిన సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిండి ప్రాజెక్టును రద్దు చేసి పాలమూరు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న మహాధర్నాలో రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని కోరారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్

మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 16):



దేవీ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ గారు నాగర్‌కర్నూల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు.ఆలయ అధ్యక్షుడు అంజయ్య , నాగర్‌కర్నూల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీ హరిబాబు, మేళతాళాలతో భరత్ ప్రసాద్ గారికి ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఎలిమే రాము, జనరల్ సెక్రటరీ మల్లేష్ , వారధి సీను కృష్ణ, భీమేష్, సర్పంచ్ కార్పాముల, జలాల్ శివుడు గారు, మిడి డిడి శ్రీనివాసులు , రవి , కిషోర్ , నరేందర్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంఘటన్ సృజన్ అభియాన్ ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 16



గాంధీభవన్ హైదరాబాద్ లో ఏ ఐ సి సి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కో ఇంచార్జి సచిన్ సావంత్,సంఘటన్ సృజన్ అభియాన్ చైర్మన్ గంప వేణు గోపాల్,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తో మండల, పట్టణ, గ్రామ, బూత్ కమిటీలపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని, జిల్లా లోని మండల, పట్టణ, గ్రామ, బూత్ కమిటీలపై సవివరంగా వివరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలలో మండల , పట్టణ కమిటీలు పూర్తి చేశామని ఆయా నియోజకవర్గాల శాసనసభ సభ్యులు అందరూ సహకరిస్తున్నారని, అదే విధంగా మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కమిటీల ఏర్పాటు చేశారని, అదే అతి తొందరలో గ్రామ, డివిజన్, బూత్ కమిటీలు పూర్తి చేస్తామనిఅన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్‌తోనే రైతులకు భరోసా

జేడి మల్లంపల్లి, అక్టోబర్ 16,(మీడియా టుడే)

రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడటంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు మల్లంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరెంట్ కోతల కారణంగా రైతులు రాత్రివేళల్లో పొలాల వద్ద వేచి చూడాల్సి వస్తోందని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేశామని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వానికి సరైన ముందస్తు ప్రణాళికలు లేకపోవడం వల్లే కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ సరఫరా వైఫల్యానికి అధికారులను బాధ్యులను చేయడం మానుకుని, ఉత్పత్తి నుంచి పంపిణీ వరకు ఉన్న లొసుగులను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.తెలంగాణ విద్యుత్ రంగానికి గుండెకాయ లాంటి సింగరేణి సంస్థలో టెండర్లు, బొగ్గు నిల్వలు, ప్రైవేటీకరణ ప్రచారాలపై వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.వ్యవసాయానికి ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందించాలని, కరెంట్ కోతల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుని తక్షణ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కాలిపోయిన మోటార్లు, పాడైన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే రిపేర్ చేయించాలని, సింగరేణి ప్రైవేటీకరణపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిదర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, నాయకులు గోల్కొండ రాజు, మెరుగు రాజు, కుసుమ ఆదినారాయణ, మంతుర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

ఐదు రోజుల శిక్షణ తరగతులు పూర్తి.. వార్డు సభ్యులకు సర్టిఫికెట్ల పంపిణీ



జగదేవ్‌పూర్, అక్టోబర్ 16 (మీడియా టుడే):

గ్రామాల సమగ్ర అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని అధికారులు పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాల్లో అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు.జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఐదు రోజులపాటు నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణలో పొందిన అవగాహనతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీవో ఖాజాముద్దీన్, ఆయా గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ఆవరణలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
చెన్నారావుపేట, అక్టోబర్ 16



చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, మహిళలు వేడుకల్లో పాల్గొని బతుకమ్మ పాటలతో ఆడి పాడారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ,ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, ఏపీఎం తిలక్ కుమార్ గౌడ్,ఏపీవో అరుణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ కిషోర్ కుమార్, హౌసింగ్ ఏఈ భవ్యశ్రీ,పంచాయతీ కార్యదర్శులు, మహిళలు,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కమ్మెటకు వెలుగుల కళ.. ప్రజలకు మెరుగైన వసతులు!

రూ.6 లక్షలతో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే యాదయ్య



చేవెళ్ల, అక్టోబర్ 16 (మీడియా టుడే)

గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఇందులో భాగంగా చేవెళ్ల మండలం కమ్మెట గ్రామంలో రూ.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శుక్రవారం ముండ్రిక పద్మమ్మ, కృష్ణ గౌడ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో రాత్రివేళ గ్రామంలో వెలుతురు మెరుగుపడటంతోపాటు ప్రజలకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపడతామని, గ్రామాల ప్రగతికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డి, శశిధర్ గౌడ్, ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, కేసారం శ్రీనివాస్, శంకర్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు బాలకృష్ణ, అరుణ, దినేష్ గౌడ్, పాండు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

వెంకట సాయి నగర్‌లో రూ.2.13 కోట్లతో సీసీ రోడ్లు

- రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత: ఎమ్మెల్యే



మీడియా టుడే, రామంతాపూర్, అక్టోబర్ 16:

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ వెంకట సాయి నగర్ కాలనీలో రూ.2 కోట్ల 13 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. కాలనీ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి, కాలనీ గౌరవ సభ్యులు, కమిటీ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీవాసులకు రాకపోకలు సులభతరమవుతాయని పేర్కొన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, పసుల ప్రభాకర్, చారి, ఎండీ జాంగిర్, ముస్తాక్, కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి, గౌరవ సభ్యులు రమేష్ గౌడ్, ఎం. రవికుమార్, గోపాల్ యాదవ్, సర్వ సత్తయ్య యాదవ్, శివశంకర్, సంజీవ, కమిటీ సభ్యులు ఆర్. గోవింద్, జి. అశోక్, శ్రీనివాస్ గౌడ్, కె. నవీన్ కుమార్, భూపతి రాములు గౌడ్, డాక్టర్ విద్యాసాగర్, రామకృష్ణ, శివకుమార్, బి. చలపతిరావు, రమేష్ శెట్టి, హరీష్, శేఖర్, సాయికుమార్, ఆంజనేయులు, చంద్రం చారి, సిద్ధు గౌడ్, గణేష్, బాల కొమరయ్య, చందా రాయుడు తదితర కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో 17న భూభారతి రీ-సర్వే అవగాహన సదస్సులు

విజయవంతం చేయాలన్న తహసిల్దార్ కనకయ్య



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 16

చిగురుమామిడి మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముదిమాణిక్యం, రామంచ గ్రామాలను ఎంపిక చేసినట్లు తహసిల్దార్ కనకయ్య తెలిపారు.ఈ నేపథ్యంలో ఈనెల 17న శనివారం ఉదయం 10గంటలకు,మధ్యాహ్నం 12:30గంటలకు ఆయా గ్రామాల రైతు వేదిక,గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు భూ భారతి భూముల రీ-సర్వేపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నారు.గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్ రావు,స్థానిక తహశీల్దార్, డీఐ,మండల సర్వేయర్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు భూ భారతి రీ-సర్వే యొక్క ముఖ్య ఉద్దేశాలను,దాని వల్ల చేకూరే ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించనున్నారు.కావున ముదిమాణిక్యం,రామంచ గ్రామాలకు చెందిన రైతులందరూ ఈ అవగాహన సదస్సుకు సకాలంలో హాజరై, భూముల రీ-సర్వేపై మీకున్న సందేహాలను అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని అధికారులు కోరారు.

చిరుధాన్యాల సాగుతో పంటల వైవిధ్యానికి ప్రోత్సాహం

ఆలిరాజపేటలో రాగి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి

జగదేవ్‌పూర్, అక్టోబర్ 16 (మీడియా టుడే):

జగదేవ్‌పూర్ మండలం ఆలిరాజ్‌పేట గ్రామంలో రైతు ఎనుగుల కిష్టారెడ్డి సాగు చేసిన రాగి పంటను మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట ఎదుగుదల, సాగు విధానాలను పరిశీలించి రైతుతో వివరాలు తెలుసుకున్నారు.

చిరుధాన్యాల సాగుతో పోషకాహార భద్రత పెరగడంతో పాటు పంటల వైవిధ్యానికి ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు చిరుధాన్యాల సాగుపై ఆసక్తి పెంచుకుని, వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కిష్టారెడ్డి, రాచమల్ల కిష్టయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి.

- ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి



భైంసా అక్టోబర్ 16 మీడియా టుడే

జిల్లా కరెస్పాండెంట్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని దేగాం గ్రామ సర్పంచ్ సీరం సుష్మా రెడ్డి అన్నారు

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆమె పేర్కొన్నారు.18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి సంబంధిత దరఖాస్తు ఫారం తీసుకోవాలని సూచించారు. ఫారంలో అడిగిన వివరాలను పూర్తిగా నింపి, అవసరమైన పత్రాలను జతచేసి తిరిగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.టు హక్కు ప్రతి పౌరుడి బాధ్యతఓటు హక్కు అనేది ప్రతి భారత పౌరుడికి లభించిన రాజ్యాంగబద్ధమైన హక్కు అని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ద్వారా తమకు నచ్చిన నాయకులను ఎన్నుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యువత రాజకీయ, సామాజిక చైతన్యంతో ముందుకు సాగుతూ ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని అన్నారు.ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోని అర్హులైన యువతీ యువకులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకొని, ఓటు హక్కును పొందడం ద్వారా ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని సీరం సుష్మా రెడ్డి పిలుపునిచ్చారు.

డీఈఈని సన్మానించిన తెలంగాణ ఎస్సీ అండ్ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ

ఆలేరు ఆర్సీ,అక్టోబరు16/మీడియా టుడే:




యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి డివిజన్ ఇంజనీర్ సంఘం వెంకటేశ్వర్లు రెండేళ్ల బాధ్యతలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ఎస్సీ అండ్ ఎస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 202 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎం.ఆర్. రవీందర్ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల రాజేశ్వర్,కలిసి ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గయ్య, యాదయ్య, మహేష్, మల్లేష్, బాగ్య,తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ సోలార్ ఇన్‌ఫ్రా ప్రారంభం

- ఉప్పల్ భగాయత్‌లో సంస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- పర్యావరణ పరిరక్షణకు సోలార్ విద్యుత్ దోహదం



మీడియా టుడే, ఉప్పల్,, అక్టోబర్ 16:

ఉప్పల్ భగాయత్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ సోలార్ ఇన్‌ఫ్రా సంస్థను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.సౌర విద్యుత్ రంగంలో నూతన అవకాశాలను అందిపుచ్చుకోవాలని, సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరగడం వల్ల విద్యుత్ అవసరాలు తీరడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

దేవి నవరాత్రుల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు

- చిలుకానగర్ సింగం తండాలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- అన్నప్రసాద వితరణలో పాల్గొన్న ఎమ్మెల్యే



మీడియా టుడే, ఉప్పల్, అక్టోబర్ 16:

దేవి నవరాత్రులను పురస్కరించుకొని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిలుకానగర్ సింగం తండాలో అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. దేవి నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికత, ఐక్యతకు ప్రతీకలని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

తమ్మరబండపాలెంలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్

అనంతగిరి అక్టోబర్ 16 మీడియా టుడే –:



60 మంది పోలీసులతో విస్తృత తనిఖీలు.. 53 వాహనాల పరిశీలనఅనంతగిరి: మండలంలోని తమ్మరబండపాలెం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున కోదాడ సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, కోదాడ రూరల్ సీఐ డి.రామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, సుమారు 60 మంది పోలీసు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. గ్రామంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి అనుమానాస్పద పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సుమారు 53 ద్విచక్ర వాహనాలు, ఆటోలను తనిఖీ చేసి వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్, ఇతర ధ్రువపత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసినట్లు అనంతగిరి ఎస్ఐ ఎం.ఏడుకొండలు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

అవంతి కళాశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 16



బర్మత్‌పుర లోని అవంతి డిగ్రీ ఉ పీజీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు – 2026 అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణం రంగురంగుల పూల సువాసనలతో, విద్యార్థుల సంప్రదాయ దుస్తులతో శోభిల్లింది.విద్యార్థినులు, అధ్యాపకులు వివిధ రకాల తీరుతీరు పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకే చోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులలో సృజనాత్మకతను, సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ‘ఉత్తమ సంప్రదాయ వస్త్రధారణ’ మరియు ‘ఉత్తమ బతుకమ్మ’ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, కన్సొలేషన్ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. కళాశాలలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో ఐక్యత, సమైక్యత మరియు సాంస్కృతిక స్పృహ పెరుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులను, అధ్యాపకులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, నాన్-టీచింగ్ స్టాఫ్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకల అనంతరం బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

బతుకమ్మ వేడుకలకు నాగారంలో విద్యుత్ సదుపాయాల ఏర్పాటు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్: తెలంగాణ పూల పండుగ బతుకమ్మ వేడుకల నేపథ్యంలో హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో సర్పంచ్ ఇజ్జగిరి సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా చేపడుతున్నారు. నాగారం గ్రామం నుంచి సమీపంలోని రాజీవ్ కుంట వరకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లుగా బతుకమ్మ ఆడేందుకు రాజీవ్ కుంటకు వెళ్లే ఆడపడుచులు చీకటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు త్వరలో విద్యుత్ దీపాలను కూడా బిగించనున్నట్లు సర్పంచ్ ఇజ్జగిరి సంపత్ తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.